102225 17-7-58

సంపుటం 11 సంచిక 231 రిజిస్టర్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

17—7—1958 గురువారం హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

మెదడువాపు వ్యాధివల్ల నగరంలో ముగ్గురిమృతి

మొత్తం నాల్గు కేసుల నమోదు

హైదరాబాద్, జులై 16

నగరంలో మెదడువాపు వ్యాధికి గురైన రోగుల సంఖ్య నాల్గు వరకు పెరిగిందనీ వీరిలో ముగ్గురు చనిపోయారనీ అధికార రీత్యా తెలియ వచ్చింది. అయినా నాగపూర్‌లోవలె యీ వ్యాధి అంటువ్యాధి రూపం తాల్చలేదనీ హైదరాబాద్ కార్పొరేషన్‌వారు యీ వ్యాధి కనిపించినప్రాంతాల్లో తగుచర్యలు తీసుకుంటున్నారనీకూడ తెలుస్తున్నది.

మెదడువాపు వ్యాధిపై నాగపూర్‌లో జరిగిన నిపుణుల సమావేశానికి డా॥ హరిశ్చంద్ర వెళ్ళివచ్చారు. ఆ సమావేశం వివరాలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ద్వారా డాక్టర్లకందజేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

15లక్షలతో నవీన జంతుప్రదర్శనశాల ఏర్పాటు

హైదరాబాద్, జులై 16

హైదరాబాద్‌లో అతినవీన రీతుల్లో జంతుప్రదర్శనశాలను ఏర్పరచడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. దీనికై అనువైన ప్రదేశాన్ని ఇతర వివరాలతో పథకాన్ని ఆగస్టు ఆఖరుకు నిర్ణయించి సిద్ధపరిచేందుకు ఐదుగురు సభ్యుల కమిటీ నియమింపబడింది. మొత్తంమీద యీ పథకం అమలునకు కొన్ని సంవత్సరాలు పట్టినప్పటికి రెండో ప్రణాళిక క్రింద 15 లక్షలు ఖర్చు చేయడానికి తలపెట్టబడింది కూడా.

ఈ కమిటీ సభ్యులు వీరు: ప్రభుత్వ ఉద్యానాల సూపరింటెండెంటు, ఆడవుల చీఫ్ కన్సర్వేటర్ (కన్వీనర్) నగర ప్లానింగ్ డైరెక్టరు, పశూత్పత్తి శాఖ డైరెక్టరు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్.

భూసంస్కరణలవల్ల లక్ష ఎకరాలు పంపిణీకి లభించవచ్చు

'భూదాహంతీర్చడంకాదు, ఆదాయవ్యత్యాసంతొలగింపే లక్ష్యం': శ్రీ కళా

చరాస్తిమీద పన్నులెలాగూ ఉన్నవి, స్థిరాస్తిమీద పరిమితి ఉంచబడుతున్నదని ఒక ప్రశ్నకు జవాబు

భూసంస్కరణల బిల్లు ప్రకటన

హైదరాబాదు, జులై 16

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతకూ వర్తించునట్లు ఏడాదికి రు. 5400 ఆదాయం రాగల భూమిని గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయిస్తూ రాష్ట్రప్రభుత్వం నేడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయభూముల గరిష్ఠ ప్రమాణపు బిల్లును (భూసంస్కరణల బిల్లు) ప్రకటించింది. దీనివల్ల తెలంగాణాలో మునుపు రు. 8600 ఆదాయంగలభూమి గరిష్ఠ ప్రమాణంగా ఉండేది. ఇప్పుడు రు. 5400 ఆదాయంగల భూమిమేరకు పెరుగుతుంది.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, మతధర్మసంస్థలు, విద్యావ్యవస్థలకు చెందిన భూములకు; ప్రభుత్వం ఆమోదించిన సహకార వ్యవసాయసమితుల క్రిందిభూములకు; ఫ్యాక్టరీ అవసరాలకువలసి ఉండి 1950 జూన్ 10వ తేదీనుండి పంచదార ఫ్యాక్టరీల అధీనంలోఉన్న భూములకు యీ బిల్లు అంశాలు వర్తించవు.

హిందూ చట్టం ప్రకారం ఆస్తిలో వాటాభాందుటకు వీలుగలిగి ఐదుగురుకన్న ఎక్కువ సభ్యులున్న అవిభక్త హిందూ కుటుంబాభిప్రాయం రు. 5400 ఆదాయంగల భూమిమేరకాక ఐదుగురికిపైన కుటుంబంలో ఎందరుంటే ఆ అదనపు సభ్యులకు ఒక్కొక్కరికి రు. 1200 ఆదాయంరాగల భూమిమేరకు గరిష్ఠ భూపరిమితి ఉంటుంది.

ఇకముందు భూమి సంపాదించాలంటే ప్రస్తుత గరిష్ఠ భూపరిమితిలో మూడింట రెండువంతులు అందుకు పరిమితి నిర్ణయింపబడింది. అంటే రు. 3600 ఆదాయంరాగల భూమి అన్నమాట.

వ్యవసాయ భూములంటే వ్యవసాయానికి తోటల పెంపకానికి వినియోగపడుతున్న లేదా ఉపయుక్తంకాగల అన్ని భూములు అని వ్యవసాయేతర ప్రయోజనాలకు పనికివచ్చే భూములిందుచేరవనీ బిల్లులో నిర్వచించబడింది.

పంపిణీకి లక్ష ఎకరాలు

భూసంస్కరణల బిల్లు ప్రకటనానంతరం రెవెన్యూ మంత్రి శ్రీ కళా వేంకటరావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సరైన అంచనా లభించడం లేదు గాని భూములులేని వారికి పంచే నిమిత్తం ఈబిల్లుమూలంగా లక్ష ఎకరాలవరకూ లభించవచ్చునని తెలిపారు. ఖమ్మంజిల్లాలో హైదరాబాద్ భూ సంస్కరణలు అమలుజరిపిన అనుభవం మీద, భూకమతాల లెక్కలఆర్డినెన్సు ద్వారా అందిననమాచారంమీద ఆధారపడి ఈవిషయం వెల్లడించబడినది. ఈ భూసంస్కరణలవల్ల భూములేని వారందరికీ భూమి కల్పించడమనేది సాధ్యంకాదనీ అసలుదేశంలో ఉన్న మొత్తంభూములన్నింటినీ పంచినా భూదాహంతీరేదికాదనీ రెవెన్యూ మంత్రి పేర్కొన్నారు.

భూ సంస్కరణల లక్ష్యం

అదనపు భూమిని స్వాధీన పరుచుకొని లేనివారికి పంచియివ్వడం తన భూ సంస్కరణ లక్ష్యంకాదనీ, గ్రామములలో ఆదాయాల వ్యత్యాసాన్ని తొలగించి వ్యవసాయోత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణార్థిక పరిస్థితుల్ని సుపటిష్ఠం చేయడమే లక్ష్యమనీ శ్రీ కళా వెంకట్రావు అన్నారు. 400 ఎకరాల ఆసామి, 30 ఎకరాలున్న వ్యక్తిచూపినంత శ్రద్ధ తనభూములపై చూపలేడుకదా అని ఆయన ఉదాహరించారు.

వ్యవసాయాదాయంపైన మాత్రమే పరిమితి ఎందుకు?

ఇతర రంగాలలో ఆదాయం వంకకు పోకుండా ఒక్క వ్యవసాయఆదాయముపైనే ఎందుకు పరిమితిని ప్రభుత్వము నిర్ణయిస్తున్నదన్న ప్రశ్నకు రెవెన్యూ మంత్రి శ్రీ వేంకట్రావు ఇలా వివరించారు:

"పరిశ్రమలు అభివృద్ధి కాకుండా అనుకొన్న మేరకుజీవనస్థాయి పెరగదు, ఎంత ఎక్కువగా పొదుపుచేసి యెంత ఎక్కువగా పెట్టుబడి పెట్టగల్గితే అంతగా పరిశ్రమలుపెరుగుతాయి. ఏడాది మొత్తంమీద పెట్టుబడిశక్తి వ్యవసాయాదాయంనుండి కేటాయించగలిగిన ధనంమీదనే ఆధారపడిఉంటుంది. మనది వ్యవసాయదేశం గనుక జాతీయాదాయంలో 50శాతంపైగాఉన్న వ్యవసాయాదాయమే దేశోన్నతికి పారిశ్రామికీకరణకు ప్రాతిపదిక అవుతున్నది. అందుకనే భూసంస్కరణలు ప్రధానమవుతున్నాయి. ఇతరరంగాలను వదిలివేయలేదు. ఆదాయంపన్ను భారం ఉంది, సూపర్‌టాక్స్, మరణసుంకం మున్నగునవెన్నో ఉన్నాయి. ఏమైనా ఆదాయం, ఆస్తి పరస్పరాధారితాలు. భూమి స్థిరాస్తి! చెందినదికావడంవలన స్థిరంగానే దానిపట్ల చర్యతీసుకోవాలి. ఆదాయ మనేది ద్రవ్యరూపంకనుక మార్పునకుగురికావచ్చు కనుక పన్నులద్వారా దాన్ని అదుపులోకి తేవాలి."

అమలుపట్ల ఏర్పడిన కొన్ని కష్టాలను తొలగించేందుకు హైదరాబాద్ కౌలుదారీ వ్యవసాయభూముల చట్టం (1950) సవరిస్తూ బిల్లు త్వరలో తేబడుతుందనీ అలాగే తెలంగాణ-ఆంధ్ర ప్రాంతాలకు వేర్వేరుగాఉన్న చట్టాలను రద్దుచేస్తూ ఒకే చట్టం యీ బిల్లు ద్వారా ఉద్దేశింపబడుతున్నదనీ హైదరాబాద్ భూములవిభజన ఏకీకరణల నిరోధచట్టాన్ని (1956)విస్తరింపజేయజూస్తున్నామనీ భూమి సాగు, భూమి నిర్వహణ, సహకార వ్యవసాయాలపై వేర్వేరు శాసనాలు చేయాలని సంకల్పము ఉందనీ శ్రీ కళా వెంకట్రావు నేడు తెలిపారు.

త్వరలో భూదాన, గ్రామదాన బిల్లు

భూదానం, గ్రామదానాలను గురించికూడా ఒకబిల్లుతయారుచేయాలని ప్రభుత్వంతలపెట్టినట్లు త్వరలోనే అది సిద్ధం కానున్నట్లుఆయనఅన్నారు. మద్రాసు ఎస్టేట్లరద్దు చట్టం ప్రకారం రద్దయిన ఎస్టేట్ల యజమానులకు నష్టం పరిహారం బాండ్లరూపంలో చెల్లించేందుకు కూడా బిల్లు తేబడుతున్నదట.

బిల్లులోని వివిధాంశాలు

నేడు ప్రకటింపబడిన భూసంస్కరణల బిల్లులో యీ దిగువ అంశాలున్నాయి:

పూర్తిగానిర్మాణంకానంతవరకుగాని తన కాలంలోఉన్న భూములతోపాటు కౌలుదారుగా లేదా ఇతర స్థాయిలలో తన క్రింద వ్యవహరించే భూములన్నీ ఆ వ్యక్తి భూములుగా పరిగణింపబడుతాయి అవిభక్త కుటుంబ సభ్యుడైతే ఆతని భూములు అతని వాటాకువచ్చే భూములుకూడా గణింపునకువస్తాయి. గత పది సంవత్సరాలుగాఉన్న ధరలను పరామర్శించి లెక్కగట్టి గ్రాస్ ఆదాయంగాచూపి అందులో సగాన్ని నికరపు ఆదాయంగా సీలింగ్ నిమిత్తం లెక్కిస్తారు. రు. 5400 నికరపు ఆదాయం రాగల భూమిని ప్రతివారికి అనుమతిస్తారు. ఇంతకుమించి భూమిగల వారు ప్రకటింపబడిన తేదీనుండి 90 దినాల్లోగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసరుకు తెలియజేస్తే నికరపు ఆదాయాన్ని ఆయన తేల్చుతారు. (ఇందుకు మూడేళ్ల ధరలు లెక్కకు వస్తాయి). పండ్లతోటలు, పశుగ్రాసపు భూముల విషయంలో ఆ భూములు పంటలకు వినియోగిస్తే మూడేళ్ల ధరల సరాసరి ఆదాయం ఎంత ఉంటుందో దాన్ని ఆసరాగా తీసుకొని విలువ నిర్ణయించబడుతుంది. అలా నిర్ణయింపబడే ఆదాయం పరిమితికిమించి ఉంటే అమించిన విలువమేరకు భూమిని వదులుకోవాల్సివస్తుంది. బాండ్లుగాని నగదుగాని లేదా రెండూగాని నష్టపరిహారంగా ఇచ్చి ఆ భూముల్ని ప్రభుత్వం తీసుకుంటుంది. వదులుకున్న భూమి నికరాదాయానికి ఆయాస్థలాలు పరిస్థితులనుబట్టి గ్రేడెడ్‌స్లాబ్ పద్ధతిపై 10నుండి 5 రెట్లవరకు లెక్కకట్టి నష్టపరిహారం ఇవ్వబడుతుంది. ఇందులో ఎక ఏడాది నికరాదాయం కౌలుదారు (ఉంటే)కు ఇస్తారు. కౌలుదారు కనుక భూమి వదులుకుంటే అది యజమానికి చెందియజమాని ఒక ఏడాది నికరాదాయాన్ని నష్టపరిహారంగా చెల్లించాలి. సీలింగ్‌లో మూడోవంతుమేరకు ఎవరుగాని ప్రభుగ్రాసం నిమిత్తంభూముల్ని సంపాదించుకోవచ్చు.

ప్రస్తుతం తెలంగాణలో రక్షిత కౌలుదారు క్రిందఉన్న భూములను ఒక కుటుంబ కమతంమేరకే ఆ కౌలుదారు కొనే అవకాశం ఉంది. ఇప్పుడది తొలగింపబడి అన్ని భూముల్ని కొనే అవకాశం కల్పింప బడుతుంది. [భూస్వామి తన సొంత సేద్యానికి మినహాయించుకున్నవి తప్ప] దీనిపై మున్ముందు సంపాదించే భూములు లెక్కగట్టి సీలింగ్ విధిస్తారు- అప్పుడు అదనపు భూముల్ని రక్షిత కౌలుదారు నుండి గైకొని నష్టపరిహారాన్ని భూస్వామికి కౌలుదారుకు 2:3 నిష్పత్తిలో పంచుతారు- [యు-పి-ఐ-]

న్యాయమూర్తులు ప్రభుత్వ ప్రభావానికి లోబడరాదు

హైకోర్టు కొత్తవింగ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డా॥ ప్రసాద్ విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 16

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు నేటి ఉదయం ఇక్కడ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కొత్తగానిర్మించబడిన వింగ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ న్యాయమూర్తులు పార్టీరాజకీయాలకు దూరమై అధికారంలోఉన్న ఏప్రభుత్వ ప్రభావానికి లోనుకారాదన్నారు. మహోన్నతమయిన భారత సాంప్రదాయాల్ని పరిపోషించవలసిందిగా ఆయన న్యాయమూర్తులకు, న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు.

"మనం ఏర్పాటుచేసుకొన్న ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ పరిపాలనా బాధ్యతను స్వీకరించేపార్టీ ఉండటం టుంది. రాజకీయపార్టీలెప్పుడూ ఒకదానికొకటి శత్రుపక్షాలుగానే ఉంటాయి. అయినా దేశ ప్రయోజనాన్ని, పార్టీ ప్రయోజనాన్ని మరువరాదు"అని రాష్ట్రపతి ఉద్బోధించారు.

జమీందారీ విధానాన్ని రద్దుచేయడము మున్నగు అనేకమార్పుల ఫలితంగా ఎన్నో భూమి తగవులు ఏర్పడినవనీ, న్యాయమూర్తులు ఈ కేసుల్ని నిర్ణయించేటప్పుడు నిష్పక్షపాతంగా వ్యవహరించాలనీ అన్నారు.

భారతదేశం బ్రిటిష్ వారి నుండి స్వాధీనం చేసుకొన్న పిమ్మట పరిపాలనా వ్యవస్థ ఒకటని అన్నారు.

నవాబులు తమక్లయింట్స్‌కు తగిలించాలనే ధోరణిలోగాక ఉండుయిన, నిష్పాక్షిక ధోరణిలో న్యాయమూర్తులు నిర్ణయానికి రావలసినదిగా ప్రోత్సహించాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

హైకోర్టులు జాప్యంలేకుండా కేసులు పరిష్కరించగలవనే ఆశాభావాన్నాయన వెలిబుచ్చారు.

ప్రధాన న్యాయమూర్తి వివరణ

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి కొత్తవింగ్‌ను ప్రారంభించాలని రాష్ట్రపతిని కోరుతూ హైకోర్టు ప్రభావశాఖ సంవత్సరంలో 20 లక్షల ఖర్చుతో నిర్మించబడిందన్నారు. అప్పటికి ఆరుగురే జడ్జీలుండేవారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుతో కోర్టుపని పెరిగి పెంచి సంఖ్యాబలం 16 కు పెంచాలని సంకల్పించబడింది. ప్రస్తుత వింగ్ రెండంతస్థులు గలది. రు. 95 లక్షల ఖర్చుతో నిర్మించబడింది. ఈ విషయంలో హైకోర్టుకు సహాయ పడినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.

ఖాళీ బకాయల్ని తొలగించడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని అడ్జీలతరఫున ఆయన రాష్ట్రపతికి హామీయిచ్చారు. మొత్తం హైకోర్టు ఏకకుటుంబంగా పనిచేస్తున్నదన్నారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ శ్రీమతి లలితా సచార్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇతర మంత్రులు. స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు, న్యాయవాదులు తదితర అధికార అనధికార ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయినారు.

రాష్ట్రపతి కోర్టు ఆవరణకురాగానే ప్రధాన న్యాయమూర్తి, రిజిస్ట్రార్ శ్రీ ఓబులరెడ్డి ఆయనకు స్వాగతమిచ్చారు. ఆ తర్వాత న్యాయమూర్తులు ఆయనకు పరిచయం చేయబడ్డారు. (యు. పి. ఐ.)

భూసంస్కరణల బిల్లుపై నిర్మాణాత్మకమైన సూచనలు

ఆహ్వానించగలమని శ్రీ కళా

హైదరాబాద్, జులై 16

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ నేడు ప్రచురించబడిన భూసంస్కరణల బిల్లుపై నిర్మాణాత్మకమైన సూచనల్ని ప్రభుత్వం ఆహ్వానించగలదన్నారు. వాటిని బిల్లును ఆమోదింపజేసే వివిధ దశలలో పరిశీలనకు గైకొనడం జరుగుతుందన్నారు.

సూచనల్ని రెవిన్యూశాఖ కార్యదర్శిద్వారాగానివ్రాతకలలో వ్రాతల ద్వారాగాని, ప్రాతినిధ్య సంస్థల తరఫున తనవద్దకు రాయబారాలుగా రావడం ద్వారాగాని తెలప వచ్చునన్నారు.

నెహ్రూ ఢిల్లీ ప్రయాణం

ఇరాక్ పరిస్థితి దృష్ట్యా పర్యటన రద్దు

అలహాబాద్, జులై 16

ఇరాక్‌లో తీవ్ర పరిణామాలు సంభవించిన కారణంగా భారత ప్రధాని శ్రీ నెహ్రూ తన పర్యటనను విరమించుకొని రేపు సరాసరి ఢిల్లీకి వెళ్ళుతున్నారు. శ్రీ నెహ్రూ రేపు లక్నో వెళ్లవలసి ఉంది గాని ఆ కార్యక్రమం రద్దు పరచబడింది.

సికింద్రాబాద్‌లో రిక్షాల ప్రవేశం

అనుమతిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జులై 16

సికింద్రాబాద్‌లో రిక్షాల ప్రవేశానికి అనుమతిస్తూ ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చేస్తుందని తెలుస్తున్నది. సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌తోనూ, పోలీసులతోనూ ఏర్పాట్లు పూర్తయినవెంటనే ప్రభుత్వం ఆ విధముగా ప్రకటన చేస్తుంది.

పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ.కె.కె. నంబియార్ నిన్న ముఖ్యమంత్రి నికలసి ఈవిషయం చర్చించారు.

శ్రీ నంబియార్, పోలీసు డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ మల్ హోత్ర, అసిస్టెంటు కమిషనర్ శ్రీ హనుమంతరావు నాయుడుతో కలసి నేడు సికింద్రాబాదు వీధులను పరిశీలించారు.

శ్రీ నంబియార్ త్వరలో ప్రభుత్వానికి తన ప్రతిపాదనల్ని అందజేస్తారు.

రాజస్థానాలు లేవన్న కొరత నేడు లేదు

షార్ట్‌వేవ్ ట్రాన్స్‌మిటర్‌ను ప్రారంభిస్తూ కేంద్రమంత్రి డా॥ బి. వి. కేస్కార్ అభిభాషణ

రేడియో సంస్కృతి నిలయం కావాలని రాష్ట్రపతి

హైదరాబాదు, జులై 16

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు అధ్యక్షతన పబ్లిక్ గార్డెన్సులోని జూబ్లిహాల్లో జరిగిన ప్రత్యేక సదస్సులో కేంద్ర సమాచార ప్రసార శాఖామంత్రి డా॥ బి.వి. కేస్కార్ హైదరాబాద్ రేడియో కేంద్రంలో 10 కిలోవాట్ల షార్టువేవ్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

డా॥ కేస్కార్ తన ప్రారంభోపన్యాసంలో ప్రాంతీయ భాషాసంస్కృతిని సాహిత్యాన్ని అభివృద్ధికి తోడ్పడుతూ వివిధ భాషల అభ్యున్నతికి కృషిచేయడంలో ప్రధానమైన ఉపకరణం రేడియో అనీ ప్రజల్లోని వివిధ అభిరుచులవారికి ఆదరణపాత్రంగా ఉండేందుకు "వివిధభారతి" అను ప్రత్యేక కదంబ కార్యక్రమాల్ని ప్రసారం చేస్తుండడం ఆలిండియా రేడియో చరిత్రలో విశిష్ట విషయమనీ పేర్కొన్నారు. ఢిల్లీలో అత్యధికశక్తిగల ట్రాన్స్‌మిటర్‌ను ఏర్పాటుచేసి అనువైన అనేక కేంద్రాల్లో ఆగ్జిలరీ ట్రాన్స్‌మిటర్లు ఏర్పాటు చేయాలని తలపోస్తున్నామని కూడా కేంద్ర రేడియో మంత్రి శ్రీ కేస్కార్ అన్నారు.

యావత్తుదేశానికి సాంస్కృతిక బంధనం ఏర్పరుస్తూ ఆలిండియా రేడియో ఒక ప్రధానపాత్ర నిర్వహిస్తున్నదనీ సాహిత్యానికి, సంగీతానికి, జానపద సంస్కృతికిప్రోత్సాహమిస్తూ పూర్వపు మహారాజులు జమీందార్లులేనికొరతను తీరుస్తున్నదనీ విద్యావికాసానికు సంస్కృతికి రేడియోకూడలి అయిందనీ డా॥ కేస్కార్ వివరించారు. శాశ్వతస్థాయిపై హైదరాబాదులో రేడియో స్టుడియోలు, కార్యాలయం ఏర్పాటు చేయదలుస్తున్నామనీ అదనపు వసతి లభించిన వెంటనే హైదరాబాదుకు ప్రథమస్థాయి రేడియో స్టేషన్ లభిస్తుందనీ శ్రీ కేస్కార్ ప్రకటించారు.

భోపాల్‌లో కూడా యిక్కడ ప్రారంభించిన ట్రాన్స్‌మిటర్ వంటిదే ఏర్పాటు చేయబడుతున్నదని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాల భూభాగంతో ఏర్పడిన కారణంగా ఆంధ్ర ప్రాంతంలో బ్రాడ్ కాస్టింగ్ పథకాలన్నీ మారిపోయి విస్తృతప్రజానీకానికి అందుబాటయ్యేట్లుశక్తిమంతమయిన ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేయాలనుకున్నామనీ ఆంధ్రప్రాంతం సంగీత సాహిత్యాలందు సుసంపన్నమయినదనీ హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను పరస్పరం కలిపి మరింత శక్తిమంతం చేసి ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ అవసరాలను తీర్చడానికి తలపెట్టబడుతున్నదనీ శ్రీ కేస్కార్ తెలిపారు.

శ్రీ దాలిపర్తి పిచ్చిహరి మంగళ వాద్యంతో శ్రీ దాశరథి వ్రాసిన గీతాన్ని "యా కుందేందు" అను శ్లోకాన్ని శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణ బృందం ఆలపించడంతో నేడు పదికిలోవాట్ల షార్టువేవ్ ట్రాన్స్‌మిటర్‌పై కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమమంతా హైదరాబాద్ విజయవాడ కేంద్రాల నుండి ప్రసారమైంది. ఈ ట్రాన్సుమిటర్ కోలంబో పథకం క్రింద ఆస్ట్రేలియా నుండి లభించింది. కాగా ఇండియాలోని ఆస్ట్రేలియా హైకమీషనర్ పి. ఆర్. హెడెన్ సందేశం పంపారు. దాన్ని రాయబార కార్యాలయం సెకండ్ సెక్రెటరీ ఆర్. జె. పెర్సివల్ చదివారు.

ముఖ్యమంత్రి సూచన

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సందేశమిస్తూ నిన్న మొన్నటివరకూ బ్రాడ్ కాస్టింగు వ్యవహారాల్లో ఆంధ్ర ప్రదేశ్ చాలవెనుకబడి ఉందనీ యీ ట్రాన్సుమిటర్‌తో ఆ లోపం తీరగలదని భావిస్తున్నాననీ అయినా విశాఖపట్నంలోను, రాయలసీమ ప్రాంతంలోను రెండు చిన్న ట్రాన్సుమిటింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేయడానికి ఆలోచించవలసిందనీ కేంద్రాన్ని కోరారు.

రాష్ట్రపతి ప్రసంగం

సదస్సుకు అధ్యక్షత వహించిన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రసంగిస్తూ శక్తిమంతమయిన ట్రాన్సుమిటర్ ఏర్పాటు చేస్తున్నందున పరిపుష్ట సంస్కృతి సంపన్నమైన ఆంధ్రుల శక్తి సామర్థ్యాలు ఇకపై అవధులు దాటి యావద్దేశానికీ పరిచయం కాగల అవకాశం ఏర్పడిందన్నారు. ఏర్పడుతున్న మార్పులకనుగుణంగా రాష్ట్ర విస్తృతితో పాటు బ్రాడ్‌కాస్టింగు సౌకర్యాలను కూడా విస్తరింప జేసిన రేడియో వారిని ఆయన అభినందించారు.

రేడియో ప్రసారాల వినోదాత్మకతను గురించి ప్రస్తావించి రాష్ట్రపతి ప్రసారమయ్యే కార్యక్రమాలు అసభ్యతకు దూరంగా ఉండాలనీ సృజనాత్మకాంశాన్ని చంపివేసేటంత వినోదపు పాట్లుకూడా ఉండకుండా జాగ్రత్తపడాలనీ ఇటువంటి సమయంలోనే సంస్కృతి పనిచేస్తుందనీ ముడిగా ఉన్న అభిరుచికి మెరుగులు దిద్దుకున్న అభిరుచికి మధ్యగల తేడానే సంస్కృతిగా మనం నిర్వచిస్తామనీ పేర్కొన్నారు.

[మా.వి]

'భూదాహంతీర్చడంకాదు, ఆదాయవ్యత్యాసంతొలగింపే లక్ష్యం': శ్రీ కళా

చరాస్తిమీద పన్నులెలాగూ ఉన్నవి, స్థిరాస్తిమీద పరిమితి ఉంచబడుతున్నదని ఒక ప్రశ్నకు జవాబు

భూసంస్కరణల బిల్లు ప్రకటన

హైదరాబాదు, జులై 16

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికంతకూ వర్తించునట్లు ఏడాదికి రు. 5400 ఆదాయం రాగల భూమిని గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయిస్తూ రాష్ట్రప్రభుత్వం నేడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయభూముల గరిష్ఠ ప్రమాణపు బిల్లును (భూసంస్కరణల బిల్లు) ప్రకటించింది. దీనివల్ల తెలంగాణాలో మునుపు రు. 8600 ఆదాయంగలభూమి గరిష్ఠ ప్రమాణంగా ఉండేది. ఇప్పుడు రు. 5400 ఆదాయంగల భూమిమేరకు పెరుగుతుంది.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, మతధర్మసంస్థలు, విద్యావ్యవస్థలకు చెందిన భూములకు; ప్రభుత్వం ఆమోదించిన సహకార వ్యవసాయసమితుల క్రిందిభూములకు; ఫ్యాక్టరీ అవసరాలకువలసి ఉండి 1950 జూన్ 10వ తేదీనుండి పంచదార ఫ్యాక్టరీల అధీనంలోఉన్న భూములకు యీ బిల్లు అంశాలు వర్తించవు.

హిందూ చట్టం ప్రకారం ఆస్తిలో వాటాభాందుటకు వీలుగలిగి ఐదుగురుకన్న ఎక్కువ సభ్యులున్న అవిభక్త హిందూ కుటుంబాభిప్రాయం రు. 5400 ఆదాయంగల భూమిమేరకాక ఐదుగురికిపైన కుటుంబంలో ఎందరుంటే ఆ అదనపు సభ్యులకు ఒక్కొక్కరికి రు. 1200 ఆదాయంరాగల భూమిమేరకు గరిష్ఠ భూపరిమితి ఉంటుంది.

ఇకముందు భూమి సంపాదించాలంటే ప్రస్తుత గరిష్ఠ భూపరిమితిలో మూడింట రెండువంతులు అందుకు పరిమితి నిర్ణయింపబడింది. అంటే రు. 3600 ఆదాయంరాగల భూమి అన్నమాట.

వ్యవసాయ భూములంటే వ్యవసాయానికి తోటల పెంపకానికి వినియోగపడుతున్న లేదా ఉపయుక్తంకాగల అన్ని భూములు అని వ్యవసాయేతర ప్రయోజనాలకు పనికివచ్చే భూములిందుచేరవనీ బిల్లులో నిర్వచించబడింది.

పంపిణీకి లక్ష ఎకరాలు

భూసంస్కరణల బిల్లు ప్రకటనానంతరం రెవెన్యూ మంత్రి శ్రీ కళా వేంకట్రావు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సరైన అంచనా లభించడం లేదు గాని భూములులేని వారికి పంచే నిమిత్తం ఈబిల్లుమూలంగా లక్ష ఎకరాలవరకూ లభించవచ్చునని తెలిపారు. ఖమ్మంజిల్లాలో హైదరాబాద్ భూ సంస్కరణలు అమలుజరిపిన అనుభవం మీద, భూకమతాల లెక్కలఆర్డినెన్సు ద్వారా అందిననమాచారంమీద ఆధారపడి ఈవిషయం వెల్లడించబడినది. ఈ భూసంస్కరణలవల్ల భూములేని వారందరికీ భూమి కల్పించడమనేది సాధ్యంకాదనీ అసలుదేశంలో ఉన్న మొత్తంభూములన్నింటినీ పంచినా భూదాహంతీరేదికాదనీ రెవెన్యూ మంత్రి పేర్కొన్నారు.

భూ సంస్కరణల లక్ష్యం

అదనపు భూమిని స్వాధీన పరుచుకొని లేనివారికి పంచియివ్వడం తన భూ సంస్కరణ లక్ష్యంకాదనీ, గ్రామములలో ఆదాయాల వ్యత్యాసాన్ని తొలగించి వ్యవసాయోత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా గ్రామీణార్థిక పరిస్థితుల్ని సుపటిష్ఠం చేయడమే లక్ష్యమనీ శ్రీ కళా వెంకట్రావు అన్నారు. 400 ఎకరాల ఆసామి, 30 ఎకరాలున్న వ్యక్తిచూపినంత శ్రద్ధ తనభూములపై చూపలేడుకదా అని ఆయన ఉదాహరించారు.

వ్యవసాయాదాయంపైన మాత్రమే పరిమితి ఎందుకు?

ఇతర రంగాలలో ఆదాయం వంకకు పోకుండా ఒక్క వ్యవసాయఆదాయముపైనే ఎందుకు పరిమితిని ప్రభుత్వము నిర్ణయిస్తున్నదన్న ప్రశ్నకు రెవెన్యూ మంత్రి శ్రీ వేంకట్రావు ఇలా వివరించారు:

"పరిశ్రమలు అభివృద్ధి కాకుండా అనుకొన్న మేరకుజీవనస్థాయి పెరగదు, ఎంత ఎక్కువగా పొదుపుచేసి యెంత ఎక్కువగా పెట్టుబడి పెట్టగల్గితే అంతగా పరిశ్రమలుపెరుగుతాయి. ఏడాది మొత్తంమీద పెట్టుబడిశక్తి వ్యవసాయాదాయంనుండి కేటాయించగలిగిన ధనంమీదనే ఆధారపడిఉంటుంది. మనది వ్యవసాయదేశం గనుక జాతీయాదాయంలో 50శాతంపైగాఉన్న వ్యవసాయాదాయమే దేశోన్నతికి పారిశ్రామికీకరణకు ప్రాతిపదిక అవుతున్నది. అందుకనే భూసంస్కరణలు ప్రధానమవుతున్నాయి. ఇతరరంగాలను వదిలివేయలేదు. ఆదాయంపన్ను భారం ఉంది, సూపర్‌టాక్స్, మరణసుంకం మున్నగునవెన్నో ఉన్నాయి. ఏమైనా ఆదాయం, ఆస్తి పరస్పరాధారితాలు. భూమి స్థిరాస్తి! చెందినదికావడంవలన స్థిరంగానే దానిపట్ల చర్యతీసుకోవాలి. ఆదాయ మనేది ద్రవ్యరూపంకనుక మార్పునకుగురికావచ్చు కనుక పన్నులద్వారా దాన్ని అదుపులోకి తేవాలి."

అమలుపట్ల ఏర్పడిన కొన్ని కష్టాలను తొలగించేందుకు హైదరాబాద్ కౌలుదారీ వ్యవసాయభూముల చట్టం (1950) సవరిస్తూ బిల్లు త్వరలో తేబడుతుందనీ అలాగే తెలంగాణ-ఆంధ్ర ప్రాంతాలకు వేర్వేరుగాఉన్న చట్టాలను రద్దుచేస్తూ ఒకే చట్టం యీ బిల్లు ద్వారా ఉద్దేశింపబడుతున్నదనీ హైదరాబాద్ భూములవిభజన ఏకీకరణల నిరోధచట్టాన్ని (1956)విస్తరింపజేయజూస్తున్నామనీ భూమి స

'ప్రతిపాఠశాల సాంఘిక సేవాశిబిరం కావాలి'

భారత సేవక సమాజ్ కొత్త ఉద్యమం

న్యూఢిల్లీ, జులై 16

అలసత్వానికి ఏమాత్రమూ తావివ్వక సేవానిరతిలో దేశశ్రేయస్సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భారత సేవక్ సమాజ్ అధ్యక్షుడైన ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఇక్కడ భారత సేవక సమాజ్ శిక్షణార్థుల సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

"ప్రతి పాఠశాలా సాంఘిక సేవా శిబిరం కావాలి" అన్న కొత్త ఉద్యమాన్ని భారతసేవక సమాజం ప్రారంభించ తలపెట్టింది. ఇక్కడ శిక్షణ పొందుతున్న కార్యకర్తలు యీ ఉద్యమాన్ని నిర్వహిస్తారు.

ఈ కొత్త పథకం ప్రకారం భారత సేవక్ సమాజ్ శిక్షణ శిబిరాలకు హాజరయ్యేవారు ఎవరిఇళ్ళలోవారు భోజనము చేస్తారు. ఈవిధంగా చేయడం వల్ల మిగిలేసొమ్ముతో ఎక్కువ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయ వీలవుతుంది.

గుర్గామ్‌కు సమీపాన చందర్ నగర్ వద్ద 88 గురు కార్యకర్తలు శిక్షణ పూర్తిచేసుకున్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో భారత సేవక సమాజ్ కార్యకర్తలు ప్రముఖపాత్ర వహించవలసి ఉందని ఈసమాజ్ ఉపాధ్యక్షుడు, శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ ఈసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

రాష్ట్రాల అభివృద్ధి ఋణాలు

పదింటిలో ఇప్పటికి ఎనిమిది రాష్ట్రాలకు డబ్బు సమకూరినది

బొంబాయి, జులై 16

1970 కి చెల్లింపబడే వాలుగున్నర శాతము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణము నేటితో పూర్తి చేయబడినదని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించినది. కేరళ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాల 4 1/2 శాతము అభివృద్ధి ఋణాలకు గూడా పూర్తి డబ్బు వసూలయినది.

ఈ ఋణముల ప్రారంభించిన మొత్తం పది రాష్ట్రాలలో ఎనమిదింటి ఋణములు నిండిపోయినవి.

అంతరవర్ణ వివాహాలు

ఏర్పాటు చేయడానికి బ్యూరో

భీమవరం, జులై 16

అంతరవర్ణ వివాహాలు, వితంతు పునర్వివాహాలు చేయడానికై పశ్చిమ గోదావరి జిల్లాలోని సంస్కర్తలు శ్రీ కవిదిండి వెంకట సోమరాజు అధ్యక్షతలో సమావేశమై ఒక బ్యూరోను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అట్టి వివాహాల్ని నిఖరపర్చుమని కోరుతూ కుల, వర్గాలతో నిమిత్తంలేకుండా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులనుండి దరఖాస్తుల్ని స్వీకరించడానికై శ్రీ సుబ్బరాజు (కాంగ్రెసు సుబ్బన్న)ను ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నుకొన్నారు.

ఐసెన్ హోవర్ చర్య

అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ ఖండన

న్యూయార్క్, జులై 16

లెబనాన్‌లో అమెరికన్ సైన్యాన్ని దింపడాన్ని ఖండిస్తూ అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌కు టెలిగ్రామ్ చేసినది. ఇది సామ్రాజ్యవాద దురాక్రమణ చర్య అని అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ వ్యాఖ్యానించినది. ఇందువల్ల ప్రపంచ శాంతి ప్రమాదం వాటిల్లినదని ఇది అణుయుద్ధానికి దారితీయవచ్చని అభిప్రాయపడినది.

ప్రెసిడెంట్

ఫౌన్‌టెన్ కలములు



ప్రతిచోట అమ్మబడును

43.

విళంబి సం॥ అధికశ్రావణ శు॥ పాడ్యమి రా 10-28 పుష్యమి. తె. 4-8 ప వ. 12-48 మొ; 2-20 వరకు. (శాలివాహన శకము: 26-4-1880) 1958 జూలై 17 గురువారము

నాడు-నేడు

నీకంటె పూర్వము బుద్ధుడు, ఏసుక్రీస్తు, జ్ఞానదేవు, తుకారాం మొదలైనవారు చేసిన బోధనలనే నీవు చేస్తున్నావని కొందరు నన్ను అడుగుచున్నారు. నిజమే నేను వారివలెనే అనేక విషయములను విడమర్చి తెలియచేస్తున్నాను. కాని వారివలన కార్యము పూర్తిఅయివుంటే మనకు యీ జన్మ లభించెడిది కాదు. మనకింకను కర్తవ్యమున్నదిగనుకనే మనకు జన్మలభించినది. దీనిని సఫలము చేసుకొనుట మన కర్తవ్యము.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూలై 17 గురువారము

ఈరాఖ్ లో నూతన ప్రభుత్వము

ఈరాఖ్‌లో సైనికుల తిరుగుబాటు మరియు విప్లవము ఫలితముగా నూతన ప్రభుత్వము యేర్పడినది. ఈరాఖ్ ప్రధాని చంపబడినాడని వార్తలు తెలుపుచున్నవి. ఈరాఖ్ యువరాజుకూడ చంపబడినట్లు తెలియుచున్నది. ఈరాఖ్ దేశములో రాజరికము రద్దు చేయబడినదనియు, ఇకముందు యీ దేశము రిపబ్లిక్‌గా పరిపాలింపబడగలదనియు నూతన ప్రభుత్వము ప్రకటించినది. ఈ సైనిక విప్లవానికి మరియు నూతన ప్రభుత్వ స్థాపనకు సంబంధించిన వార్తలు వివరముగా పత్రికలలో ప్రకటితమైనవి.

ఈ సంఘటన అంతర్జాతీయ రాజకీయరంగమున చాల ప్రధానమైనది. మధ్యప్రాచ్యము చాల కాలమునుండి అంతర్జాతీయ రాజకీయ చదరంగముగా నున్నది. ఈ చదరంగములో ప్రస్తుత సంఘటన మిక్కిలి ముఖ్యమైనఘట్టము. ఈరాఖ్‌లో యేర్పడిన నూతన ప్రభుత్వము ఈజిప్టులోని నాసర్ ప్రభుత్వముతో సానుభూతి కలిగినదని చెప్పబడుచున్నది. మొత్తముమీద యీ నూతన ప్రభుత్వము పాశ్చాత్యరాజ్యాలకు మరియు అమెరికాకు అనుకూలమైనది కాదని చెప్పవచ్చును. ఈ సంఘటన పొరుగు రాజ్యాలలో సంచలనము కలుగజేసినది కొంత కాలముక్రింద ఈరాఖ్, జోర్డాన్ రాజ్యాలు ఒక సమాఖ్యగా యేర్పడియుండెను. దీనిని పురస్కరించుకొని జోర్డాన్ రాజు ప్రస్తుతము యీ సమాఖ్యకు అధినేతగా తన అధికారాలను ప్రకటించియున్నాడు. కాని యీ ప్రకటనవలన ప్రత్యేక పరిణామాలు కలుగునని చెప్పుటకు వీలులేదు.

ఈ రాఖ్ లోని సైనిక విప్లవము ఇంగ్లండు, అమెరికా రాజ్యాలలో అలజడి కలిగించినది. అమెరికాలోని రాజకీయవర్గాలు ఈ సంఘటనను గూర్చి వ్యాఖ్యానించుచు సూయజుకాలువను జాతీయముగా వించిన తరువాత పాశ్చాత్యరాజ్యాల ప్రయోజనాలకు కలిగిన నష్టాలలో అన్నిటికన్న తీవ్రమైనది ఈరాఖ్‌లోని యీ నూతన ప్రభుత్వస్థాపనయని తెలిపినారు. ఇంగ్లండులోకూడ యీ సంఘటనవార్త, ఖేదము మరియు ఆశాభంగము కలిగించినది. ఇంగ్లండులోని రాజకీయవర్గాలు యెన్నడును ఇటువంటి సంఘటన జరుగునని తలచి యుండలేదు. కొన్ని వారాలక్రింద ఈరాఖ్ రాజు ఇంగ్లండుకు వచ్చియుండెను. ఆ సందర్భమున ఆయన యీ విషయమై ప్రస్తావించలేదు. ఈరాఖ్ రాజుకు తన దేశములోని ఆంతరంగిక పరిస్థితి మీద మంచి అదుపు కలదను భావము ఇంగ్లండులో వ్యాపించియుండెను. ఏమైనప్పటికిని ఇంగ్లండు, అమెరికాలకు యీ వార్త తీవ్ర ఆశాభంగము కలిగించినదని వెల్లడియగుచున్నది. ఈ ఉభయదేశాలలో ఈ సంఘటనపైన జరుగుచున్న సంప్రదింపులు, మంతనాలు యీ సత్యమును ఋజువుచేయుచున్నవి. పాకిస్తాన్ రాజకీయ వర్గాలలో యీ వార్త నిరాశను మరియు విషాదమును వ్యాపింపజేసినది. కాశ్మీర్ సమస్యపై భారతదేశానికి వ్యతిరేకముగా ఈ రాఖ్ ప్రభుత్వము భద్రతామండలి సమావేశాలలో పాకిస్తాన్‌కు బలపరచుచుండెను. నిజానికి భద్రతామండలిలో పాకిస్తాన్‌కు భారతదేశమునకువ్యతిరేకముగా ఉపయోగించుటకొరకు ఈరాఖ్ మంచి ఆయుధముగా ఉపయుక్తమగుచుండెను. ఈ ఆయుధము విరిగిపోయినందుకు పాకిస్తాన్‌లో సంతాపము వ్యాపించియున్నది.

ఈరాఖ్, బాగ్దాద్ రాజ్యాల కూటమికి ప్రధానప్రాతిపదికగా నుండెను. ఈరాఖ్‌లో జరిగిన యీ సంఘటనవలన బాగ్దాద్ కూటమి చాలబలహీనమైపోయినది. ఇక ముందు యీ బాగ్దాద్ కూటమి బాగ్దాద్ లేని కూటమిగా నుండగలదు. ఈరాఖ్‌లో యీ సైనిక కూటాలకు ప్రజాభిప్రాయము ప్రబల వ్యతిరేకముగా నున్నది. పాశ్చాత్య రాజ్యాలు యేర్పాటుచేసిన యీ సైనిక కూటాలమీద తీవ్ర అసంతృప్తి యీ సైనిక విప్లవానికి ఒక కారణమైనదని చెప్పబడుచున్నది. ఈ సైనిక విప్లవమునకు ప్రజలనుండి యెటువంటి అవరోధము కలుగలేదు. అనగా ప్రజలకు యీ సంఘటన సంతోషకరముగనే యుండినదని చెప్పుటకు అవకాశము కలుగుచున్నది. పూర్వపు ఈ రాఖ్ ప్రభుత్వము అవలంబించిన విధానాలపైన తిరుగుబాటు యీ సైనికవిప్లవమని చెప్పవచ్చును. ఈజిప్టులోని నాసర్ ప్రభుత్వము వలె, ఈరాఖ్‌లోని ఈ క్రొత్త ప్రభుత్వము స్వతంత్రముగా వ్యవహరించగలదని ఊహించవచ్చును. ఈ నూతన ప్రభుత్వ స్థాపన మధ్యప్రాచ్యమునందే కాక, అంతర్జాతీయ రాజకీయ రంగమునందుకూడ అతి ముఖ్యమైన సంఘటన,

లెబనాన్‌కు అమెరికన్ సైన్యాల పంపడానికి కారణం

ఈజిప్టు, సోవియట్ యూనియన్ లేనని ఐక్ ఆరోపణ

వాషింగ్‌టన్, జులై 16

లెబనాన్‌కు అమెరికా సైన్యాన్ని పంపడానికి తాముతీసుకొన్న నిర్ణయం తీవ్రపరిణామాలకు బహుశః దారితీయవచ్చునని ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్ గతరాత్రి కాంగ్రెస్‌కు ప్రత్యేకంగాఇచ్చిన సందేశంలో అభిప్రాయపడినారు. ఇట్టిక్లిష్టమైన నిర్ణయాన్ని తాము అంతర్జాతీయ పరిస్థితిని న్యాయాన్ని సముద్ధరించుటకు తీసుకొనవలసి వచ్చినదన్నారు ఐక్.

ఈజిప్టు సిరియా మరియు సోవియట్ యూనియన్‌లు లెబనాన్‌లో తిరుగుబాటుదారులకు అన్ని విధాలా పోత్సాహాన్నిస్తున్నవని ఇరాక్‌లోని ప్రధాన నాయకులు హత్యచేయబడినారని ఐసెన్‌హోవర్ సూచించారు. ఇంకాఅవసరమైన లెబనాన్‌కు అమెరికన్ సైన్యాలుపంపబడగలవన్నారు.

1961 వ సంవత్సరం "భారతదేశ సందర్శన" సంవత్సరంగా పరిగణన

యాత్రిక వ్యవహారాల సంస్థ ఆమోదం

బొంబాయి, జులై 16

భారత యాత్రిక వ్యవహారాల సంస్థ కార్యవర్గం యొక్కనాల్గవ సమావేశం బొంబాయిలో కేంద్రరవాణాకమ్యూనికేషన్సుమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ అధ్యక్షతక్రింద జరిగింది. 1961 వ సంవత్సరాన్ని "భారతదేశం సందర్శన సంవత్సరం"గా పరిగణించాలన్న ప్రతిపాదనను అంగీకరిస్తూ ఈ సంవత్సరం చివరలో ప్రభుత్వం అట్టి ప్రకటన చేయాలనీ విమాన కంపెనీలు నౌకాసంస్థలు తగిన ఏర్పాట్లు చేసుకోగలవని ఈ సమావేశంవారు ప్రకటించారు. 1958 అక్టోబరులో ఢిల్లీ, బొంబాయిలలో జరుగనున్న వేడుకలకు ప్రచార కార్యక్రమం ఏర్పాటుచేసి విదేశాలలో టికెట్లఅమ్మకం కార్యక్రమాన్ని ప్రారంభించాలని కూడా ఈ సమావేశం కోరింది. పర్యాటకులు ప్రమాణాలు, రేట్లనిర్ణయం సంఘం నివేదికను ప్రభుత్వం ఆమోదించగలదని ఆశిస్తున్నామనీ, రోడ్డు ప్రయాణాలలోకలిగిన అంతరరాష్ట్రీయ అవరోధాలను రవాణాశాఖ తొలగించాలని ఈ సమావేశం కోరింది.

ఇరాక్‌లో సైనిక విప్లవం

పెకింగ్ రేడియో సుస్వాగతం

పెకింగ్, జులై 16

ఇరాక్‌లో జరిగిన సైనికవిప్లవాన్ని చైనా ప్రజలు ఆహ్వానిస్తున్నారని పెకింగ్ రేడియో ప్రకటించినది. ఈ తిరుగుబాటు ఐసెన్‌హోవర్ పథకానికి బద్దాద్ ఒప్పందానికి చావుదెబ్బ కాగలదని దీని ప్రభావం పూర్తి మధ్యప్రాచ్యంపై పడగలదని పెకింగ్ రేడియో వ్యాఖ్యాత పేర్కొన్నారు.

శీలాన్ని చెరచ యత్నించిన యువకుని హత్య

పోలీసులకు యువతి లొంగుబాటు

నాగపూర్, జులై 16

యేత్మాల్‌కు ఆరుమైళ్ల దూరానగల ఘోడ్కిండి గ్రామంలో ఒక స్త్రీ వారంరోజులక్రితం తన శీలాన్ని చెరప ప్రయత్నించిన ఒక యువకుని గొడ్డలితో హత్యచేసింది.

ఈవార్త తెలిసిపోలీసులు ఆగ్రామానికివెళ్ళగా తాను గొడ్డలితో జూన్ 23 వతేది రాత్రి అయువకుని హత్య చేసిన విషయం నిజమేనని 24 ఏండ్ల వయస్సుగల ఆస్త్రీ అంగీకరించి పోలీసులకు లొంగిపోయింది.

ఆమెపై పోలీసులు కేసుపెట్టారు.

లెబనాన్‌కు అమెరికా సైనికుల చేరిక

యుద్ధానికి పురిగొల్పే చర్య అని "ప్రావ్దా" విమర్శ

మాస్కో, జులై 16

లెబనాన్‌లో అమెరికా సైనికుల ప్రవేశం యుద్ధానికి పురిగొల్పే చర్య అని సోవియట్ వార్తాపత్రిక "ప్రావ్దా" వ్రాసినట్లు మాస్కో రేడియో పేర్కొన్నది.

మధ్య ప్రాచ్యంలోని జాతీయ స్వాతంత్ర్యోద్యమంవలన తమ వివరీత లాభాలు నిలిచి పోతాయనే భయంవలననే అమెరికా సామ్రాజ్యవాదులు ఈ చర్యకు పూనుకొన్నారని "ప్రావ్దా" వ్రాసింది.

అంతర్జాతీయ పోలీస్ సిబ్బంది

లెబనాన్ సంఘటన దృష్ట్యా ఏర్పాటు సాధ్యమా?

వాషింగ్టన్, జులై 16

యునైటెడ్ స్టేట్సు, సైనిక సహాయంద్వారా లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని సంయుక్త రాజ్య సమితి భద్రతా మండలికి చేయనున్న ప్రతిపాదన లెబనాన్‌లో యునైటెడ్ స్టేట్సు సైన్యాల ఉనికిపట్ల సోవియట్ యూనియన్ ప్రత్యామ్నాయమార్గాల వెదకడానికి దోహదమివ్వగలదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సోవియట్ యూనియన్ ఈ తీర్మానంపై వీటోచేసిన అమెరికన్ సైన్యాలు లెబనాన్‌లో సాధారణ పరిస్థితి ఏర్పడేవరకు ఉండవలసిన పరిస్థితి సృష్టించినటులు కాగలదు. అందువల్ల రష్యా అంతర్జాతీయ పోలీస్ సిబ్బంది నిర్మాణానికి అంగీకరించవలసి రాగలదని భావింపబడుచున్నది.

లెబనాన్‌కు అమెరికన్ సైన్యాల పంపడంవల్ల అక్కడి ప్రభుత్వ సైన్యాలకుధైర్యంచేకూరితిరుగుబాటుదారులవారు సమర్థవంతంగా ఎదుర్కొనేలా చేయడం అవుతున్నదని లెబనాన్ సైన్యాలు పరిమితమైన సంఖ్యలోనే ఉన్నాయని చెప్పబడుచున్నది.

ఐసెన్‌హోవర్ చర్య సహేతుకం కాదు

లెబనాన్‌కు అమెరికా సైన్యాల పంపడంపై ఒక విమర్శ

న్యూఢిల్లీ, జులై 16

లెబనాన్‌లో సమితి పర్యవేక్షక బృందం ఉండి అది దాని విధుల సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉండగా యునైటెడ్ స్టేట్సు అధ్యక్షులు ఐసెన్‌హోవర్ అక్కడికి అమెరికన్ సైన్యాల పంపడం సమితిని అంతర్జాతీయ నైతిక సూత్రాలను ఉల్లంఘించినటులనే కాగలదని ప్రజాసోషలిస్టుపార్టీ జాయింట్ సెక్రెటరీ కె. కె. మీనన్ పేర్కొన్నారు.

లెబనాన్ ఆంతరంగిక వ్యవహారాలలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈవిధంగా జోక్యం కలిగించుకొనడం చిన్న రాజ్యాల స్వాతంత్ర్యానికి దెబ్బ అని అన్నారు మీనన్.

"తన చర్యను ఐసెన్‌హోవర్ ఏ విధంగా సమర్థించుకొనచూచినా అమెరికా సామ్రాజ్యవాద దేశంగా వ్యవహరిస్తున్నదనడం తథ్యం. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణకన్నా సామ్రాజ్యవాదమునకు ప్రాణంపోయటనే సర్వవిధాలా ప్రయత్నిస్తున్నది. అమెరికన్ బెదరింపులకు అరబ్ ప్రజలు లొంగబోరనేది సత్యం. అరబ్ ప్రజలలో పెరుగుచున్న జాతీయతాభావం వారికి సామ్రాజ్యవాదులనుండి పూర్తిగా రక్షణను సమకూర్చగలదు" అని పేర్కొన్నారు శ్రీ మీనన్.

ప్రజాసోషలిస్టుపార్టీ బలసత్వాన్ని ఏరూపంలో ఉన్నా సహించబోదని లెబనాన్ ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని స్వాతంత్ర్య కాంక్షను బలపరచ గలదని వీరన్నారు.

అమెరికా చర్యకు ముస్లిం రాజ్యాల హర్షం

ఐసెన్‌హోవర్ కు ఇరాన్, టర్కీ, పాకిస్తాన్‌ల సందేశం

అంకారా, జులై 16

ప్రస్తుతం బగ్దాద్ కూటమి సమావేశ సందర్భంగా యిక్కడ ఉన్న ఇరాన్, టర్కీ, పాకిస్తాన్ రాజ్యాధినేతలు లెబనాన్‌కు అమెరికా సైనిక దళాల్ని పంపినందుకు అభినందిస్తూ ఐసెన్‌హోవర్‌కు ఒక సందేశాన్ని పంపినది.

తెలంగాణ అభివృద్ధి

జరిగినకృషి సంతృప్తికరంగా లేదనీ, సత్వరాభివృద్ధికి తెలంగాణ నాయకులంతా ఐక్యకృషి జరపాలనీ విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, జూలై 16

తెలంగాణ అభివృద్ధికి — ప్రజలజీవనాభివృద్ధికి — తెలంగాణ మంత్రులు, అన్ని రాజకీయ పార్టీలవారు [కమ్యూనిస్టులతోసహా] పాటుపడి, దివారాత్రములుపనిచేస్తామని, ఎన్నికలకుముందూ ఎన్నికల సమయంలో పదేపదే వక్కాణించారు. కాని ఆచరణలో మాత్రం వారు యీ ప్రాంతాభివృద్ధికి శాసనసభలో - బయటా వాగ్దానం చేసినంతగా ప్రయత్నించలేదని గత వారం రోజుల నుంచి తెలంగాణ జిల్లాలలో పర్యటించినమావిలేఖరివ్రాస్తున్నాడు.

విద్యారంగంలోనేమి, వైద్యప్రజారంగంలోనేమి, సాంఘిక సంక్షేమరంగాలలో నేమి, కార్మికరంగంలోనేమి తెలంగాణప్రాంతం ఏమాత్రంయీ రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రముఖస్థానాన్ని పొందలేదు. మొదటి ప్రణాళికా కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప రెండవప్రణాళికయీమూడుసంవత్సరాలలో ధనవ్యయమే కాని పనులు మాత్రం సక్రమంగా జరుగలేదని అధికార పార్టీ నాయకులు మా విలేఖరికి తెల్పినారు.

విద్యారంగంలో కనీసం ఒక తాలూకా కేంద్రంలో కూడ ఉన్నత పాఠశాలలేదు ఉన్న మాధ్యమిక పాఠశాలలలో సరియైన సౌకర్యాలు లేవు. విద్యార్థులకు ప్రవేశార్హతలు కూడా సరిగాలేవు. యిందుకు కారణం వరంగల్లు పట్టణంలో దాదాపు (3) ఉన్నత పాఠశాలలు ఉండి కూడా 10 మంది హెచ్. ఎస్. సి. విద్యార్థులకు ప్రవేశార్హత దొరుకక పోవటమే - ఉన్నత తరగతులలోనే కాక చిన్నతరగతుల విద్యార్థులకు ముఖ్యంగా 8 వ తరగతి నుండి యేడవ తరగతి వరకు ప్రవేశం దొరకటం చాలా కష్టమౌతున్నది.

అసలే తెలంగాణపు జిల్లాలు విద్యారంగంలో చాలా వెనుకబడియున్నవనీ దానికి తోడు యీ ప్రవేశార్హతలను బాలబాలికలకు ప్రసాదించక పోవటం చాలా అన్యాయమని, ఆయా జిల్లాల రాజకీయ ప్రముఖులు తెలిపినారు. యిందుకు కారణం మన రాష్ట్రబడ్జెటు (విద్యారంగం)లో ఆంధ్రలో ప్రస్తుతం నడుస్తున్న ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం హస్తగతం చేసుకొని స్వయంగా నడిపించుకొనటానికి అధికంగా కేటాయించటమేనని తెల్పబడింది. మరొక ఉదాహరణమేమంటే కేంద్రప్రభుత్వం ఒక ఇంజినీరింగు కళాశాలను రాష్ట్రములో నెలకొల్పుటకుకొంత మొత్తాన్ని కేటాయించింది. ఆకళాశాల స్థాపనపై పింగిలి సోదరులు వరంగల్లు నగరంలో గల లక్షల విలువచేసే తమభవనాలను విరాళంగా ఇచ్చినారు. కళాశాలకు ఆ భవనాలు అనువైనవీ లేనివీ ప్రముఖులచే పరిశీలించబడినది. కాని కొంతమంది నాయకులు యీ కళాశాలను తెలంగాణకు కేంద్రస్థానమయిన వరంగల్లులో స్థాపించుటలో వ్యతిరేకత చూపినందువల్లఅదియీసంవత్సరంలో ఆరంభమయ్యేది కాకుండా పోయిందట. ఆ కళాశాల ముందు సంవత్సరం కూడా వచ్చే అవకాశములు లేనట్లు తెలుస్తున్నది. ఒక మెడికల్ కాలేజి స్థాపన విషయంలో కూడా ఏమీ ఆశకనబడటం లేదు.

వైద్యసౌకర్యాలు

గ్రామాలలో అంటు జాడ్యములు ప్రబలియున్నా - మలేరియా వ్యాధియాస్ -మున్నగునవి ఉన్నా వాటి నిర్మూలనకు చర్యలు తగినంతగా గైకొనబడటం లేదు బ్లాక్ డెవలప్‌మెంట్లలో ఏర్పాటుచేయబడిన మొబయిల్ యూనిట్లు చిన్న దారులు గల చివర గ్రామాలకు వెళ్ళలేకపోతూయున్నవి. యింకా వీటిమీద పర్యవేక్షణ లేని కారణంగా, ఆయా అధికారులు పట్టణాలలో నివాసంగాయుండి ఆగ్రామాలకువెళ్ళలేకపోతున్నారు. వైద్యసౌకర్యంవిషయంలో తెలంగాణములోగల ప్రతిజిల్లా కేంద్రంలో, తాలూకా కేంద్రంలో తప్ప మిగతాచోట్లలో దవాఖానాలు లేవు. ఉన్నవాటిలో కూడా చాలా తక్కువ మంచాలు ఉన్నవి. ప్రతి తాలూకాలో దరిదాపు 2 వందల గ్రామాలు ఉండుట. యీ రెండు వందల గ్రామాలకు ఒకే ఒక ఆసుపత్రి- దానిలో కూడా 8 నుండి 10 మంచాలకంటే ఎక్కువ ఉండవు ఇక బ్లాక్ డెవలప్ మెంటుస్కీములో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై ఒక డాక్టర్ మరియు హెల్తు విజిటర్, మిడ్‌వైఫ్‌లు యిప్పటి బ్లాకుకు కేటాయించబడినారు. వీరుసాధ్యమయినంత వరకు ప్రతి గ్రామం తిరిగి మా తాళిక సంరక్షణలో తాము శ్రద్ధతీసుకొని పనిచేయటం, ఆయా గ్రామాల్లోగల (మంత్రసానులకు) దాయాలకు కాన్పులు చేయటంలో తర్ఫీదునివ్వటం ముఖ్యకర్తవ్యం. కాని వీరు హెడ్ క్వార్టర్లలో కూర్చొని తాము ఆయా గ్రామాలకు పర్యటనకు వెళ్లినామని డైరీ వ్రాసి టి. ఎ. తీసుకుంటున్నారే కాని పనిమాత్రం ఏమీ చేయటంలేదు.

హైద్రాబాద్ చుట్టూగల గ్రామాలే వెనుకబడి ఉన్నవి

హైద్రాబాద్ జిల్లాలో మేడ్చల్ తాలూకాకూడా ఒకటి. ఇది హైద్రాబాద్ పట్టణమునకు 18 మైళ్ళ దూరమున యున్నది. యీ తాలూకాలో కనీసం నూటికి మూడువంతుల మంది కార్మికులే. గ్రామాలలో బడులులేవు. వైద్యసౌకర్యం అసలేలేదు. కార్మికునికి కూలి దొరకటంకూడా చాలా అరుదు. ప్రజలు అన్ని రంగాలలో చాలా వెనుకబడి యున్నారనటంలో సందేహంలేదు. యీ గ్రామాలన్నీ హైద్రాబాద్ నగరానికి చుట్టుప్రక్కల 8-మైళ్ళ దూరానగలవే అయినా, వీటి అభివృద్ధిని ఇంతవరకు ఏ ప్రభుత్వం విచారించకపోవటం విచారణీయం. మేడిచల్ తాలూకా కేంద్రములో ఒక గ్రామపంచాయితీ ఉంది. ఒక మాతా శిశు సంరక్షణ కేంద్ర ఒక దవాఖానా మరియు ఒక మాధ్యమిక పాఠశాలయున్నవి కాని గ్రామపంచాయితీలో రెండుపార్టీ లుండుట వలన నగరాభివృద్ధికి పాటుపడటం అంతగా లేదట. దవాఖానామాత్రం సక్రమంగానే ఓమోస్తరుగా నడుస్తూయున్నదట. మాతా శిశు సంరక్షణ కేంద్రం సరిగా నడుచుటలేదని, అక్కడ యున్న హెల్తు విజిటర్ ఎప్పుడూ అనారోగ్యంగా యుంటూ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేక పోతున్నదని తెల్పబడింది. కేంద్రం క్రింద రెండు ఉప కేంద్రములు కూడా యున్నవి. అవి గ్రామాలలో ఉండటంవలన బాగానే పనిచేయుచున్నవనీ అయినా ఆయా కేంద్రాలలో యున్న మిడ్ వైఫ్‌లను అనవసరంగా హెల్తు విజిటర్ బాధపెడుతున్నదని భావించబడుతున్నది విలేజి మెడిసన్ బాక్సులలో మందులు అయిపోయి ఇంతవరకు ఆరుమాసాల కాలమైనా వాటిని "రీఫిల్" చేయలేదనికూడా తెల్పబడుతుంది.

వ్యవసాయ రంగంలో

వ్యవసాయ రంగంలో చెప్పుకోతగినంత అభివృద్ధి కలుగలేదనే తెల్పవచ్చునంటూ యీ మధ్యన నర్సంపేట మల్టీపర్ పజ్ ప్రాజెక్టుక్రింద యున్న వెంకటాపురం గ్రామ రైతులకు తక్కావీలో ఇంజనులు దరఖాస్తు పెట్టుకున్న 2-సంవత్సరములకు మంజూరి అయినవి. అవి ప్రభుత్వం చూపిన కంపెనీలో ఖరీదుచేస్తే పాతవైనవి. బావులమీద పెట్టిన 15 రోజులలోనే అవి ఎందుకు పనికిరాకుండాపోయినవి. మంచి విత్తనాల సప్లయి మామూలు రైతులకు అందటంలేదు. కాబట్టి రాష్ట్రప్రభుత్వం యీ విషయంలో అధికారోత్పత్తి చేయుటకు తోడ్పడాలని కోరబడుతున్నది

కార్మిక సంఘం

ఇక కార్మిక-సాంఘిక సంక్షేమ రంగాలలోకూడా తెలంగాణ ప్రాంతం చాలా వెనుకపాటునే యున్నది. వారికి అనగా ప్రజలకు కావలసిన సౌకర్యములు ఏమాత్రం చేకూర్చబడటంలేదు. కావున ప్రభుత్వం యీ రంగాభివృద్ధికై ఎక్కువశ్రద్ధ గైకొనాల్సియున్నది.

ప్రస్తుత పరిస్థితులలో తెలంగాణ ప్రాంతీయ సంఘము(రీజినల్ కమిటి) ఏ అశయాల కొరకు, ఉద్దేశాలతో ఏర్పాటు అయినదో వాటిని నెరవేర్చుట, తద్వారా తెలంగాణ ప్రజలకు తాముఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొనుట చాలా అవసరమని పలువురు రాజకీయ నాయకులు భావిస్తూయున్నారు. తెలంగాణ ప్రాంతీయ సంఘానికి ఏ పార్టీనుండి, గ్రూప్ నుండి అధ్యక్షుడు ఎన్నికైనా వారు తెలంగాణ అభివృద్ధిని దృష్టియందుంచుకొని పార్టీ, గ్రూప్, మత, వర్గ వివక్షత లేకుండా యీ ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని కూడా ప్రజలు కోరుతున్నారు.

అట్లుగాక, ప్రాంతీయ సంఘానికి గల హోదాను తగ్గించి, దీనిని ఒక రాజకీయ వేదికగా మార్చి తమలో తమకుగల అభిప్రాయ భేదాలను చర్చించ జూడటం తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేకూర్చినట్లు అవుతూందనీ, కావున తెలంగాణా నాయకులు, మంత్రులూ తమలో తమకు గల అభిప్రాయ భేదాలను విడిచి యీ ప్రాంతాభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ ప్రజలు వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంజనీరింగు, తదితర రంగాలలో ప్రవీణులైన వారి జాబితా

తయారు చేయడానికి ఇరిగేషన్ మంత్రిత్వశాఖ సంకల్పం

న్యూఢిల్లీ, జులై 16

వివిధ ప్రాజెక్టులలోను నిర్మాణ కలాపాలలో పని చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రవీణుల జాబితాను కేంద్ర ఇరిగేషను విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ తయారు చేయనున్నది. రిటైరయిన ఇంజనీర్లు తదితరుల పేర్లుగల మరొక జాబితానుకూడా ఆ మంత్రిత్వశాఖ తయారు చేయగలదు. ఉన్నతస్థాయి సాంకేతిక సంఘం సభ్యులను ఈజాబితానుంచి ఎంచుకుంటారు. కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థ తయారు చేసిన క్లిష్టతరమైన నమూనాలను ఈ సంఘం పరిశీలిస్తుంది. ప్రణాళికా ప్రాజెక్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వి. పంత్ ఆల్ ఇండియా ఇంజనీరింగు శాఖను ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదన్నారు.

నిర్వాసులకు ఉద్యోగాలు

ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి కార్యాలయాలు 1958 మే నెలలో 4787 మంది నిర్వాసుల పేర్లను నమోదు చేసుకున్నాయనీ, 698 మందికి ఉద్యోగాలు లభించినవనీ వారిలో 456మంది తూర్పుపాకిస్తాన్ నుంచి, 240 మంది పశ్చిమ పాకిస్తాన్‌నుంచి వలస వచ్చిన వారనీ, మే నెలాఖరుకు ఆ కార్యాలయాలలో పేర్లను నమోదు చేసుకొని ఉద్యోగాలు రాకుండా వున్న వారి సంఖ్య 42,485 అనీ నేడు ప్రకటించబడింది.

చంబల్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ, జులై 16

68.6కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబడే చంబల్ ప్రాజెక్టు నిర్మాణంలోని వివిధ దశలకు ప్రత్యేక టైము-టేబుల్ తయారు చేయబడనున్నది. మధ్యప్రదేశ



బ్రహ్మాండమైన వేలం

నగర మధ్యన వ్యాపార కేంద్రములో గల ఆస్తిని కొనుటకు
స్వర్ణావకాశము.

నయాపుల్ నుండి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి పోవు దారిలో సిమెంట్ రోడ్ పైన నిమాసి దర్బార్ హోటల్ ప్రక్కనగల మఖ్లీలు (దుకాణములు)
1958 జూలై 19 వ తేదీ ఉ॥ 10-0 గం॥ వేలం జరుపబడును.
విడిగా ఒక మఖ్లీకాని లేక మొత్తము గాని వేలంలో ఎక్కువ పాటదారుకు మాచే విక్రయించబడును.
వివరములు గల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్సు
ఆక్షనీర్స్ దివాన్ దేవిడి
ఫోన్: నెం. 5111.

4 వ సంయుక్త వారము

దీపక్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.
మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.
(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

6 వ సంయుక్త వారము
వినోద ప్రొడక్షన్స్ వారి
* మహాదేవి *
సాగర్ & చిత్రా
హైద్రాబాద్. సికింద్రాబాద్
మరియు రాధాకృష్ణ రామాటాకీస్
మహబూబ్‌నగర్. కొత్తగూడెం.
Cima పూర్ణా రిలీజ్.

నేడు మాత్రమే.
* అంబికాపతి *
(అరవం, తెలుగు కామెంట్రీతో)
అలంకార్ - సికింద్రాబాద్.
(Trupix) కర్ణాటక ఫిలిమ్స్ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

శుక్రవారం, జూలై 18

405.4 మీటర్లు (740 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-0 తె-వా, 7-15 వాగీశ్వరీనారాయణ్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము 8-45 భజన్ (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్, గీత్ (భ), 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-45 వాద్య సంగీత్ (భ), 1-50 తె-వా. 2-00 సుగమ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 2-50 విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడనుండిరిలే), 3-30 విరామ సంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ (మద్రాస్‌నుండి రిలే) 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సుగమ్ సంగీత్: పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి (విజయవాడనుండి రిలే) 9-50 గాంధీ చర్చ 10-00 అజీజుద్ రహమాన్: తుమ్రి, దాద్రా 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

.....

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని (ఎ-భ). 7-00 తె- వా, 7-15 రామవరపు సుబ్బారావు: వీణ 7-40 గాంధీ చర్చ-భజనావళి 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ (ఎ-భ), 1-30 శాస్త్రీయ వాద్య సంగీత్ (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వేణువు: నిలయ విద్వాంసుడు 2-20 ఉన్నత పాఠశాల విద్యార్థులకు (హైద్రాబాదు నుండి రిలే) 2-50 వేణువు: నిలయ విద్వాంసుడు 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ (మద్రాస్ నుండి రిలే) 9-00 అం-వా, 9-15 వరూధిని (మనుచరిత్రమునుండి) నాటిక రచన: వింజమూరి శివరామరావు 9-30 సుగమ్ సంగీత్: పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి 9-50 రామవరపు సుబ్బారావు: వీణ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కంపెనీడ్ డిప్లొమా పరీక్షలు

హైద్రాబాద్, జులై 16

హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ బోర్డువారు కాకినాడ, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలలో 1958 సెప్టెంబర్ 8 వ వారంలో సివిల్, ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ విషయాలలో కంపెనీడ్ డిప్లొమా (సప్లిమెంటరీ) పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలకు హాజరు కాగోరువారు కాకినాడ, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాలుల వద్దనుండి అవసరమైన వివరాలు, దరఖాస్తుఫారములు పొందవచ్చును. దరఖాస్తులు ప్రిన్సిపాలులకు చేరవలసిన తుది గడువు 14-8-1958.

.....

ప్రత్యేక పోలీసు శాఖ

మే నెలలో 83 కొత్త కేసులు

న్యూఢిల్లీ, జూలై 16

భారత ప్రభుత్వ ప్రత్యేక పోలీసు శాఖవారు 1958 మే నెలలో బహిరంగ విచారణలు జరుపనున్న 83 కేసులలోను 93 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధం వున్నదని వారిలో సైనిక, నౌకా దళ ఉద్యోగులు, ఆహార శాఖ, ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర ఎక్సైజు శాఖ సప్లయిల శాఖలకు చెందిన గెజిటెడు ఉద్యోగులున్నారనీ, నేడు ప్రకటించబడింది. శాఖాధిపతుల ద్వారా చర్య తీసుకోబడినవారు 30 మంది అనీ వారిలో 4 గురు గెజిటెడు ఉద్యోగులనీ తెలుస్తున్నది.

న్యాయ స్థానాలచేత శిక్షలు విధించబడిన వారిలో 9 మంది ప్రభుత్వోద్యోగులు, నలుగురు ప్రయివేటు వ్యక్తులు, లంచగొండితనం, ద్రవ్యాపహరణం, మోసం, దొంగ సంతకాలు చేయడం మొదలైన నేరాలకు వారికి శిక్షలు విధించబడ్డాయి.

ఆంధ్రరాష్ట్రమునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ చతుర్థ మహాసభ

విజయవాడ, జులై 16

జులై 13 వ తేదీన ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ శానిటరీ మేస్త్రీల సంఘ చతుర్థమహాసభ విజయవాడ హిందూ హైస్కూలులో జరుపబడినది. మహాసభ ప్రారంభానికి ముందుగా అఖిల భారత గ్రామీణ మహిళా మండలి ప్రధాన కార్యదర్శిని శ్రీమతి కొమర్రాజు అచ్చమాంబ ఎం. పి. గారు జండా ప్రతిష్ఠాపన గావించి. శానిటరీ మేస్త్రీలకు, డాక్టర్లకు చాలా దగ్గర సంబంధ మున్నదనియూ, అంటురోగిని రక్షించడమే గాకుండా పారిశుద్ధ్య కార్యక్రమ నిర్వహణ ద్వారా అంటురోగాన్నే అరికట్టి ప్రజలను కాపాడుచున్న శానిటరీ మేస్త్రీల సేవ చాలా పవిత్రమైనదనియు, దెబ్బ తిని అతుకు పొందిన కారు యెట్లు పరిపూర్ణమైన శక్తిని సమకూర్చుకొనలేదో అటులనే అనారోగ్యమును పొందిన మనిషి పరిపూర్ణమైన ఆరోగ్యవంతుడు కాలేడు. రోగముగాకుండా ముందుగానే ప్రజలను కాపాడుచున్న శానిటరీ మేస్త్రీ నిజమైన ప్రజాసేవకుడనియూ, కాని దురదృష్టవశాత్తు వారి శక్తిసామర్థ్యాలను ఉపయోగించుకొనుచున్న ప్రభుత్వమువారికి తగినంతఅభివృద్ధిని చేకూర్చకపోవడం చాలా విచారకరమనియు, నాకు అవకాశ మున్నంత వరకు సహాయ పడగలననియు, నేడు విజయవాడ పట్టణములో చతుర్థమహాసభ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించుకొని శాంతియుతంగా క్రమమైన పద్ధతులలో మీ సమస్యలు పరిష్కరించుకొనగలరని నేను ఆశిస్తున్నానని అన్నారు.

పతాకోత్సవానంతరం ఆంధ్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యనిర్వాహకాధ్యక్షులైన శ్రీ ఎం.వి. సోమసుందరం ఎ. ఎ. బి.ఎల్. గారు అధ్యక్షత వహిస్తూ మీరు మీ సంఘాన్ని రాష్ట్ర స్థాయిలో కార్మికులోకానికే గర్వకారణంగా రూపొందించుకున్నందుకు చాలా సంతోషిస్తున్నాను.

మీ హక్కులకై శాంతియుతంగా సమైక్యమై పరిపూర్ణమైన గాంధేయ పథంలో పోరాటంసాగిస్తూ మీ బాధ్యతలవిషయమైఏమాత్రము అశ్రద్ధచేయక ప్రజారోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజామన్ననలను ప్రభుత్వ సానుభూతినిపొంది పవిత్రమైన విజయాన్ని పొందగలరనిఆశించెదననిన్నీ "మీకు నేను యిదివరకువలె యికమీదగూడా సహాయపడగల" నన్నారు.

తర్వాత రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కర్రి అప్పారావుగారు 1955 సం॥రం లగాయతు రాష్ట్రసంఘ కార్యకలాపముల నివేదికను అందజేసినారు.

ప్రధాన తీర్మానములు ఆమోదించబడిన అనంతరం యీ దిగువ వారిని నూతన సంవత్సరం కార్యనిర్వాహకులుగా ఏకగ్రీవముగా యెన్నుకోవడమైనది.

అధ్యక్షులు: తోట అప్పారావు (విజయవాడ), ఉపాధ్యక్షులు: జనాబ్ అబ్దుల్ ఖాదర్ సాహెబ్ (తెనాలి), ఉపాధ్యక్షులు: ఎస్. మధుసూదనరావు (బందరు), ప్రధాన కార్యదర్శి: కర్రి అప్పారావు (ఏలూరు), సహాయ కార్యదర్శులు: టి. ఎం. ఆంథోని దాసు (విజయవాడ), ఎం. రాఘవులు (గుడివాడ), కోశాధికారి సంబంగి నాయుడు (ఏలూరు) మిగతా కార్యవర్గ సభ్యులను యెన్నుకొనుటకు అధ్యక్ష, కార్యదర్శులకు అధికార మివ్వడమైనది.

ఆపిమ్మట మహాసభను శ్రీ నంబూరి శ్రీనివాసరావు ఎం-ఎల్-ఏ గారు ప్రారంభించినారు. మహాసభకు విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులైన డాక్టర్ జె. దక్షిణామూర్తిగారు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బాయిన అప్పారావుగారు సభికులకు స్వాగతం చెప్పినారు.

ప్రముఖులు పంపిన సందేశములు సభలో చదివి వినిపించబడినవి.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు ఎమ్. ఎల్.ఏ. గారు మహాసభను ప్రారంభిస్తూ మీరాష్ట్ర సంఘం పంపించిన ఆహ్వానముతోపాటు స్థానిక స్వపరిపాలనశాఖామాత్యులు గౌ॥ డి.సంజీవయ్యగారు స్వంతపనులవలన రాకపోయినందున యీ మహాసభకు నన్ను వెళ్ళవలసిందిగాఆదేశించినారు. రాష్ట్ర శానిటరీ మేస్త్రీల సంఘం, వారికార్యకలాపాలను చాలా కాలంగా నేను దూరంగా వుంటూనే పరిశీలించుచున్నాను. నేడుప్రత్యక్షంగా వారికార్యక్రమంలో పాల్గొనే అవకాశము కలగడం అందులో సమర్థవంతంగా గాంధేయ పథంలో నడుపబడుచున్న మీ సంఘాన్ని నిర్వహిస్తున్న కార్యకర్తలను నేను యెంతో అభినందించుచున్నాను. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వ చట్టాలకు వ్యతిరేకంగా నేరముచేసిన ఖైదీకి, జైలులో కల్పించుచున్న కనీస వసతులైనా శానిటరీ మేస్త్రీకి కల్పించకపోవడం చాలా శోచనీయం నిర్బంధింపబడిన ఖైదీకి రోజుకి సుమారు రెండు రూపాయల చొప్పున ఖర్చు పెడుతూ ప్రజారోగ్య రక్షణకు తోడ్పడుచున్న శానిటరీ మేస్త్రీకి కేవలం నెలకి రు. 18/-ల జీతం యివ్వడం వారి ఆర్థిక స్థితిగతుల నెలా నిర్వహించు కుంటున్నారో స్పష్టపడుతూనే వుంది. నేటి యీ సమావేశానికి అధ్యక్షత వహించిన పురపాలక సంఘాలకు తలమానికంగాయున్న విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు, మేస్త్రీల సమస్యలపై పురపాలక సంఘాలద్వారా తగు కృషిచేసి విధిగా సహాయపడవలసినదిగాను, అందుకుగాను శాసనసభ్యునిగా నేను యావత్తు సహకారం యివ్వగలనని హామీ నిచ్చుచున్నాను.

తదుపరి మహాసభాధ్యక్షులు డా॥ జె. దక్షిణామూర్తిగారు మాట్లాడుచు యీ సంఘ నిర్మాణంలో నేనుకూడా బాధ్యత వహించిన మాటవాస్తవమే కాని, ఆనాటి జీవన ప్రమాణము, వారి బాధ్యతలు వారికున్న విజ్ఞానము చాలా స్వల్పము. అది 1938వ సంవత్సరము; ఇది 1958వ సంవత్సరము. ఇప్పటి పరిస్థితులు చూస్తే యెన్నో రెట్లు పెరిగి యున్నది. బాధ్యతలు చాలా అధికము చేయబడి యున్నవి. యిట్టి పరిస్థితులలో ప్రభుత్వము వారికి యెంతో అభివృద్ధిని చూపవలసి యున్నది. నాకు యెల్లప్పుడు పిరికోర్కెల యెడల పురపాలక సంఘాధ్యక్షులుగా మేము చేయదగిన సహాయము చేయగలమని హామీ యిస్తూ యున్నాము. ఈ విషయములో మన ఎం. ఎల్. ఏ. శ్రీనివాసరావుగారు వారితోటి ఎం. ఎల్. ఏ. లు ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చి శానిటరీ మేస్త్రీల కనీస కోర్కెలు నెరవేర్చుటకు కృషి చేయ గలరని ఆశిస్తున్నాము.

1938 సంవత్సరంలో వున్న సంఘ పరిస్థితులు నేటి పరిస్థితులు చూడగా యెంతో సుశిక్షితమైన సంస్థగా అభివృద్ధి పొందినందుకు నేను చాలా సంతోషిస్తూ యున్నాను. మీ యిబ్బందులన్నియు సాధ్యమైనంత త్వరలో మీ సంఘబలముచే నెరవేర్చుకొనగలరని విశ్వసిస్తున్నానన్నారు.

తదుపరి, విజయవాడ మునిసిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టరు, జి. నరసింహం, ఎం. బి., బి. ఎస్., బి. ఎస్సి. గారు మాట్లాడుచూ, మేస్త్రీలకున్న బాధ్యతలు అత్యధికమనిన్నీ, వారి జీతములు, సదుపాయములు అత్యల్పమనిన్నీ వాటిని నెరవేర్చుటలో ప్రభుత్వం, మునిసిపల్ కౌన్సిలు వారు పూర్తిగా [illegible] పడవలసినదనియు, తాను చేయగలిగిన యావత్తు సహాయము చేయుచున్నాననియు, యిక ముందుకూడా అటులనే చేయగలననియూ సెలవిచ్చి యున్నారు.

తదుపరి సంఘ నూతనాధ్యక్షులైన శ్రీ తోట అప్పారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో శ్రీ ముట్నూరి వేంకట సోమసుందరం ఎం. ఎ. బి ఎల్. గారు శానిటరీ మేస్త్రీల సమస్యలను సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లవలసి యున్నదనియు, న్యాయమైన యీ సంఘ సభ్యుల సమస్యలను పరిష్కరించుటలో ప్రజల సహకార, సానుభూతులను పొందుటకు మేస్త్రీలంతా క్రమశిక్షణతో పనిచేయవలసినదనియూ, అరాచకవాదుల దుర్బోధలకు తావీయవలదనియు హెచ్చరించి యున్నారు.

శ్రీ కొప్పుల సత్యనారాయణ (ఉపాధ్యక్షులు:- జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, ఏలూరు) గారు మాట్లాడుచూ అనుక్షణమూ, ప్రజలను అంటురోగాలనుండి కాపాడుచున్న శానిటరీ మేస్త్రీల సేవ చాలా పవిత్రమైనది. అట్టివారు రు. 18/-ల జీతముతో వారివారి కుటుంబములను పోషించుకుంటూ వారి విలువలను యెలా నిర్వహించుకొనగలరో మీరు ఆలోచించాలి. వారి కనీస కోర్కెల కొరకు చేయుచున్న కృషికి మనమంతా సంపూర్ణముగా తోడ్పడి, నెరవేరినట్లు చేసినప్పుడే మనవిధిని మనము నిర్వర్తించినట్లు కాగలదు. నిత్యమూ, మన కండ్ల యెదుట కనిపించుచున్న శానిటరీ మేస్త్రీలు ఒకప్రక్క కడుపుకాలుతూ, మనకు సేవచేయుమని చెప్పడం చాలా అన్యాయం. యీ విషయంలో తాము కూడా ప్రభుత్వమునకు, మన మునిసిపల్ కౌన్సిలువారికి పీకిదీనస్థితినిచెల్పి, వారి కనీస కోర్కెలను నెరవేర్చుటకు కృషిచేయాలి. మేస్త్రీలుకూడా వారి విధులు సక్రమంగా నిర్వర్తించి, ప్రజాసానుభూతి పొందాలని సెలవిచ్చి యున్నారు. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ పి. ఎమ్. ఆంథోని దాసు గారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

వెనుకబడిన తరగతుల స్కాలర్ షిప్‌లు

హైద్రాబాద్, జులై 16

మహబూబ్‌నగర్ జిల్లాలోని విద్యాసంస్థల అధిపతుల ద్వారా వెనుకబడిన తరగతులస్కాలర్ షిప్‌లకొరకుదరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు 31-8-58 న గానీ తత్పూర్వంగా గానీ మహబూబ్‌నగర్ లోనిస్పెషల్ సోషల్ సర్వీసు ఆఫీసరుకు చేరవలెను.

లేఖావళి

"సంగీత, నాట్య పాఠశాల"

ఆర్యా!

గద్వాలలో సంగీత నాట్య పాఠశాలను ప్రారంభించవలెనని స్థానికులు కొందరు నిశ్చయించినట్లు యిటీవల పత్రికలో వెలువడినవార్త చాలముదావహమైన విషయం. నిజంగా యిది సదుద్దేశము. స్థానికయువకళాకారులు ముఖ్యంగా అభినందనీయులు. గతంలో ఉన్నత ప్రాభవాలతో లలిత కళలకు ఆలవాలమై, జగజ్జేగీయ మానంగా ప్రముఖ పాత్రవహించిన గద్వాల సంస్థానపు రోజులు ఈ సందర్భంలో స్మృతికి రాక తప్పవు. గద్వాల ఆ రోజుల్లో హైద్రాబాదు, ఆంధ్రభూభాగాల్లోనేగాక యావత్ దక్షిణాపథంలో లలిత కళలకు ముఖ్యమైన మాతృభూమిలా విలసిల్లినదనటంలో సందేహంలేదు. నిదాణమైవున్న లలితకళల ప్రాభవాన్ని గుర్తెరింగి, మళ్ళీగద్వాల ప్రముఖులు లలిత కళల పురోభివృద్ధికి ఈ విధంగా సంకల్పించి కృషిచేయటం ఎంతైనా గర్వింపవలసిన విషయం. ఎందుకంటే, మనదేశపు నిజమైన సంస్కృతి, నాగరికతలను చాటి పూర్వపు భారతీయ నిత్యజీవితపు నిజాయతీని ప్రాభవాలను ఎలుగెత్తి చాటే శక్తి ఒక్క లలితకళలలోనే నిబిడీకృతమై వుందనటం నిర్వివాదమైన విషయం.

పై పాఠశాలను నడుపుటకు స్థానిక ప్రముఖులతో-డిప్యూటీ కలెక్టర్ గారు అధ్యక్షులుగా 9 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పడినది. సంగీత, నాట్య విభాగాలలో ఏలాంటి సంబంధం కాని విజ్ఞానానుభవాలు కాని లేని సభ్యులు చాలమంది ఆ కమిటీలో కలరు. గద్వాల స్థానికంలో అనుభవజ్ఞులు, సంగీత రంగంలో కృషిసల్పిబాగా ఆరితేరిన దిట్టలు ఈ నాటికీ లేకపోలేదు. అలాంటి నిపుణులను పై కమిటీలో తీసుకొనడం ఇంకా బాగుంటుంది.

కనుక యిప్పటికైనా పై కమిటీ వారు యీ విషయాలను దృష్టిలో నుంచుకొని సంగీత, నాట్యరంగాలలో అనుభవంగడించి ఆరితేరిన దిట్టలను తమ కమిటీలో సభ్యులుగా చేర్చుకోగలరని ఆశిస్తున్నా. అలాంటివారిసేవలను యిలాంటి కళారంగాలకు వినియోగించుకొనటం చాల అవసరమే కాక లాభదాయకంకూడాను. సాగరగర్భంలో ఎక్కడో దాగివున్నరత్నాలవలెవున్నది నిజమైన కళాకారులస్థానం యీ రోజుల్లో. అందుకు అలా దాగివున్న మణిపూసలను పైకి తీసుకొనివచ్చి, సరైనస్థానమిచ్చి గౌరవించటం ప్రజాతంత్ర యుగంలో ప్రజలు ప్రభుత్వాల సమష్టి బాధ్యత. అందుకు ప్రజలు ప్రభుత్వం ఏకోన్ముఖంగాకృషి సల్పాలి. అప్పుడే భారతావనికి ఉజ్జ్వల భవిష్యత్తు చేకూరగలదు.

ఇట్లు
పి. ఎస్. మూర్తి.

హైద్రాబాద్, 16-7-58

రోడ్లమరమ్మతులు

హైద్రాబాద్, జులై 16

గడచిన కొలది రోజులలో పడిన భారీ వర్షాల వల్ల దిగువ పేర్కొన్న రోడ్లలో గండ్లు పడి రాకపోకలునిలిపివేయ బడినవి. మరమ్మతులు పూర్తి కాగానే రాకపోకలు తిరిగి ప్రారంభించబడగలవు.

1. మెదక్ - లోధన్ రోడ్డులో యల్లారెడ్డి, నిజాంసాగర్ మధ్యలో 26 వ మైలులో.
2. కామారెడ్డి—ఎల్లారెడ్డి రోడ్డులో 18 వ మైలులో.

హైద్రాబాదు నుండి నిజాంసాగర్ వైపు వెళ్ళే ట్రాఫిక్ అంతా సంగారెడ్డి మీదుగా వెళ్ళాలి. కామారెడ్డి నుండి నిజాంసాగర్ వెళ్ళే ట్రాఫిక్ అంతా రామాయణపేట మీదుగా వెళ్ళాలి.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వపరీక్షల కమిషనర్ కార్యాలయము కర్నూలునుండి హైద్రాబాద్‌కుమార్చబడింది. కింగ్‌కోఠీ రోడ్డులోని నిజామత్ మంజిల్‌లో 23-6-58 నుండి యీ కార్యాలయం పనిచేస్తున్నది.

మురళీధర్ శ్రీ వాత్సవ

దొంగలను ఎదర్చగా గాయాలు

అలహాబాద్, జులై 16

అలహాబాద్ విశ్వవిద్యాలయ జియాలజీ శాఖ అధిపతి డాక్టర్ మురళీధర్ శ్రీవాత్సను సాయుధులైన దొంగల ముఠా దాడిచేసి గాయపరచినది. దొంగలు వీరి ఇంటినుండి నగదు డబ్బును వస్త్రాలను ఇతర వస్తు సామగ్రిని అపహరించారు.

దొంగలు ఇంట ప్రవేశించినప్పుడు శ్రీ వాత్సవ నిద్రపోతూ ఉండెను. వారి చప్పుడు విని వెంటనేలేచి ఇతరుల సహాయాన్ని పిలువబోగా దొంగలు అతనిపై దాడిచేసి గాయపరచారు.

పెషావర్‌లోవడదెబ్బకు 20 మంది మృతి

లాహోర్, జులై 16

విపరీతమైన వేడిగాల్పులకు గత మూడు రోజులలో పెషావర్‌లోనూ, ఆ సమీప గ్రామాలలోనూ సుమారు 20 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది.

ఉష్ణోగ్రత 105 డిగ్రీలే ఉన్నా వేడిగాల్పులు తీవ్రంగా, భరించరానివిగా ఉన్నవి. నిన్న పెషావర్ లో వడదెబ్బకు ఏడుగురు చనిపోయారు. నాలుగు గుఱ్ఱాలు వీధులపైపడి చనిపోయినవి.

వర్షాలకై అనేకమంది పిల్లలు పెషావర్ వీధులగుండా ఊరేగింపు తీశారు.

ఇరాక్‌లో అమెరికా జర్నలిస్టు హత్య

సాసలిటో, జులై 16

బగ్దాదు విప్లవంలో హత్యకావించబడిన ఇద్దరు అమెరికన్లలో ప్రముఖ అమెరికా పత్రికా రచయిత ఈగెన్ బర్న్స్ ఒకరని తెలుస్తున్నది.

పూర్వం అసోసియేటెడ్ ప్రెస్‌కు విలేఖరిగా ఉండిన బర్న్స్ 1941లో పెరల్ హార్బర్ పై జపాన్ దాడిని అమెరికాకు తొలిఫోన్‌లో తెలిపిన మొదటి వ్యక్తి

సోవియట్ దేశంలో భారతీయ కవితాసంపుటి ప్రచురణ

తాష్కెంట్, జులై 16

వివిధ భారతీయ భాషలనుండి 150 పద్యాలు "భారతీయ కవులు" అనే పద్యసంపుటిగా రష్యన్ భాషలో వెలువడ నున్నది. ఇందులో తెలుగు కవితా రచనలుకూడా వుంటాయి. ఇవన్నీ సమకాలిక రచయితలరచనలే.

(టాస్)

ట్రస్టీల బోర్డు అధ్యక్షుని పదవీ కాలపరిమితి

హైద్రాబాద్, జూలై 16

తిరుమల - తిరుపతి దేవస్థానములతో సహా మత సంస్థల ట్రస్టీల బోర్డు అధ్యక్షుల పదవీకాలపరిమితి మూడేండ్లుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం నిశ్చయించింది యిందుకు సంబంధించిన నిబంధనలు తగు విధంగా సవరించబడినవి.

రేపు సా॥ 3-30 గం॥ కు గొప్ప విడుదల.

అద్భుత సాహసకృత్యములు, మహత్తరసన్నివేశములతో నిండిన ఉత్తమ చిత్రము.

పీపుల్ పిక్చర్స్
మిస్ తుఫాన్ మెయిల్
తా॥ రూప్‌మాల, సమర్ రామ్, హాబీబ్, అజీమ్, రాజేంద్రకపూర్, డాగ్ మోతి.
సంగీతం: రాబిన్. దర్శకత్వం: బి. జె. పాటిల్.
చిత్రా - సికింద్రాబాద్.
(Trupix)

4 వ సంయుక్త వారము
ప్రతిభా వారి
దొంగలున్నారు జాగ్రత్త!

కమల్ & ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్.
(CIMA) పూర్ణా విడుదల.

రేవ మహత్తర వారము
శ్రీ రాజరాజేశ్వరీ ఫిలింకంపెనీ వారి
శ్రీ కృష్ణ మాయ
(నారద సంసారం)
తా॥ నాగేశ్వరరావు, రఘురామయ్య, ఏ. వి. సుబ్బారావు, జమున,
రీగల్ - హైద్రాబాదు.
(Trupix) భ్రమియా రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులు అద్భుతముగా బాగుడుచున్నారు.
దీప్-ప్రదీప్ వారి
* పోలీస్ *

తా॥ మధుబాల, ప్రదీప్‌కుమార్, అన్వర్ హుసేన్, దీప్‌ఖోస్లా నాదిర, ధుమాల్, ఓంప్రకాశ్, భగవాన్.
(గెస్టారిసు)
ప్రభాత్ - హైద్రాబాద్. | అజంతా - సికింద్రాబాద్.
నేడు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ
(Trupix)

తణుకు మునిసిపాలిటీలో మండపాకను చేర్చాలని విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో పెంటపాడును చేర్చడంకూడ శ్రేయస్కరమని ప్రజాభిప్రాయం

తాడేపల్లిగూడెం, జులై 16

నిడదవోలు పంచాయితీని మునిసిపాలిటీగా మార్చాలనే తమ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. ఆ మునిసిపాలిటీలో సమీప గూడెం పంచాయతీని కూడ చేర్చాలని ఒకప్పుడు భావించబడింది. కాని యిప్పటి ప్రతిపాదన ప్రకారం మునిసిపాలిటీలో నిడదవోలు, అట్లపాడు, శెట్టిపేట పంచాయతీలే ఉంటాయి.

తణుకు మునిసిపాలిటీలో మండపాక చేరిక

తణుకు మునిసిపాలిటీలో మండపాక గ్రామాన్ని చేర్చాలా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

తణుకు మునిసిపాలిటీలో మండపాకను చేర్చాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మండపాక పంచాయతీలోనే పారిశ్రామిక ప్రాంతం వెంకటరాయపురంచేరి ఉన్నందున మండపాకను తణుకు మునిసిపాలిటీలో చేర్చడానికి పారిశ్రామిక వేత్త శ్రీహరిశ్చంద్ర ప్రసాద్, ఎం. ఎల్. ఏ. వ్యతిరేకిస్తున్నట్లు కూడ కొందరు ఆరోపిస్తున్నారు.

శ్రీ అక్కమాంబ పెక్కుమైల్స్, ఆంధ్ర చక్కెర మిల్లులు, బయలక్ష్మీ ఎరువుల ఫ్యాక్టరీఉన్న పారిశ్రామిక ప్రాంతాన్ని ప్రజాభిప్రాయాన్ననుసరించి తణుకుమునిసిపాలిటీలో చేర్చడం లోతనకు అభ్యంతరం లేదని శ్రీ హరిశ్చంద్రప్రసాద్ యిటీవల హైద్రాబాద్‌లో స్థానికస్వపరిపాలనా మంత్రి శ్రీ సంజీవయ్యకు చెప్పినట్లు తెలుస్తున్నది.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో పెంటపాడుచేరే సమస్య

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీకి చాల సమీపంలో ఉన్న పెంటపాడు మేజర్ పంచాయతీ కొంత కాలంక్రితం మునిసిపాలిటీలో చేరడానికి వ్యతిరేకించినా, యిప్పుడు చాల మంది ప్రజలు తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో చేరగోరుతున్నారు. ప్రభుత్వం పెంటపాడుకు ఒకరినిపంపి పరిస్థితిని తెలుసుకొనడం వాంఛనీయమ్మని భావించ బడుతున్నది. ఇంకాప్రారంభ దశలో నున్న తాడేపల్లిగూడెం మునిసిపాలిటీలో పెంటపాడును చేర్చడం ఉభయ పట్టణాలకూ శ్రేయస్కరమని సర్వత్రా విశ్వసించబడుతున్నది.

మునిసిపాలిటీ ఆర్థిక వ్యవస్థ

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీకి అస్తులకంటె అప్పులు ఎక్కువున్న విషయం పాఠకులకు విదితమే. పూర్వ పంచాయతీ అందజేసిన మొత్తం ఆశించిన దానికంటె చాలతక్కువగా ఉంది. పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు మునిసిపల్ ప్రాంతంలోని తమ ఆస్తుల్ని ఏ మాత్రం మునిసిపాలిటీకి యివ్వలేదు. పైగా మునిసిపాలిటీకి మరింత నష్టాన్ని కలిగించే కొన్ని సంస్థల్ని తీసుకోవలసిందిగా కోరింది.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ పన్నుల ఆదాయం రు. 1 25 లక్షల వరకూగలపూర్వపంచాయతీఆదాయం పైట్టెంపుఉండగలదని అంచనావేయబడింది. పంచాయతీ పరిపాలనలో అమలులోలేని ఆస్తివన్ను, నీటిపన్ను, వీధి దీపాల పన్ను లు ప్రకటించబడినవి.

నీటి సరఫరా పథకం

మునిసిపాలిటీ నీటి సరఫరా పథకాన్ని అమలు జరుపుతుందా? అని స్పెషల్ ఆఫీసర్ శ్రీ వెంట్యాల చాసుదేవరావును ప్రశ్నించగా ఆ పథకానికి రు. 2.1 లక్షలు, డైయిసేజి పథకానికి రు. 8 లక్షలు ఖర్చు కాగలదనీ, కాని దానికి రు. 45,000 మాత్రమే కేటాయించబడిందనీ అన్నారు.

ప్రభుత్వ సహాయం అవసరం

మునిసిపాలిటీ ఆర్థిక వ్యవస్థను బాగుపర్చడానికి ప్రభుత్వ సహాయం అవసరమని స్పష్టపడుతున్నది. పూర్వ పంచాయతీగాని, పంచవర్ల ప్రణాళికలోగాని, పట్టణం కూడ చేరి ఉన్న నల్లజర్ల ఎన్.ఇ ఎస్. బ్లాకుద్వారాగాని యిక్కడ ప్రజాసౌకర్యాలేమీ యింతవరకూ కల్గించబడకపోవడం వలన ఈ సహాయం అత్యవసరమని భావించబడుతున్నది.

ఈ పౌర సౌకర్యాలను అశించియే కొంతెం ఎక్కువ పన్నుల్ని చెల్లించవలసి ఉంటుందని తెలిసికూడ స్థానిక ప్రజలు తాడేపల్లిగూడెంమునిసిపాలిటీ కావాలని ఆందోళన చేశారు.

శ్రీ వై.వి.రత్నం అస్తమయంపట్ల సంతాప తీర్మానం

తాడేపల్లిగూడెంలోని తొలిపత్రికా రచయిత శ్రీ వై వి. రత్నం అస్తమయానికి సంతాపం వెలిబుచ్చుతూ జులై 11 వ తేదీన శ్రీ కృష్ణారావు అధ్యక్షతలో సమావేశమైన తాడేపల్లిగూడెం పత్రికా రచయితల సంఘం తీర్మానించినది.

జిల్లాబోర్డు మునిసిపల్ ప్రాంతంలోని తమస్థలాల్ని మునిసిపాలిటీకి బదిలీ చేయడానికి బదులు వ్యక్తులకు, సంస్థలకు యివ్వడం పట్ల విచారం వెలిబుచ్చుతూ సమావేశంలో మరొతీర్మానము ఆమోదించబడింది.

ఎలక్ట్రిషియన్ దుర్మరణం

యోగానందంఅనే ఎలక్ట్రీషియన్ జులై 11వ తేదీన వేల్పూరులో ఒక ఫ్యూజు పనిచేస్తుండగా పాకుతగిలి చనిపోయాడు. ఎలక్ట్రిసిటీ శాఖ స్థానిక అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ పరంధామయ్య దర్యాప్తుకై అక్కడికి వెళ్ళారు.

ఎం.ఎల్.సి.కి సన్మానం

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిలుకు ఎన్నుకోబడిన ఏలూరు కళాశాల ప్రిన్స్‌పాల్ శ్రీ దేశరాజు సత్యసుబ్రహ్మణ్యం సన్మానించడానికి తాడేపల్లిగూడెం, పెంటపాడులలోని ఆ కళాశాల పూర్వ విద్యార్థులు జులై 13వ తేదీన యిక్కడొకసభ జరిపారు. మెజిస్ట్రేటు శ్రీ జె ప్రసాదు అధ్యక్షత వహించారు.

మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ పసల సూర్యచంద్రరావు రాజకీయస్వార్థపరత్వమువలన యితర జీవన రంగాలలో స్థాయి, సమర్థత ఎలా తగ్గిపోతున్నదో వివరించారు. ఏ ఆశయాన్ని సాధించడానికి ఒక శాసనం చేయబడిందో దాని అమలులో ఆఆశయానికి వ్యతిరేకమైన పని జరుగుచున్నదని చెప్పి ఉదాహరణగా మద్యనిషేధ చట్టాన్ని పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీ రామకృష్ణారావు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ఎం. ఎల్. సి. కి సన్మాన పత్రం సమర్పించారు శ్రీ సుబ్రహ్మణ్యం విద్యాస్థాయి అభివృద్ధికి ఎగువ సభద్వారా కూడ కృషిచేస్తానని హామీయిచ్చారు

డా॥ తేళ్ళపిత్యనారాయణమూర్తి, సోమయాజులు, భద్రయ్య, రంగాచార్య, తాడేపల్లిగూడెం, పెంటపాడు ఉన్నత పాఠశాలల యితర ఉపాధ్యాయులు, శ్రీ జోస్యుల వెంకటేశ్వరరావు ప్రభృతులు కూడ ప్రసంగించారు. శ్రీ డి. బదరీ నారాయణ వందన సమర్పణ కావించారు.

ముతక బియ్యం ధర మరింత పెరుగుదల

రెండో పంట బియ్యానికి కేరళలో ఎక్కువ గిరాకి ఉన్నది. అయితే మద్రాసు నగరంనుండి గిరాకి తగ్గింది. మద్రాసు వ్యాపారులు చాల ఎక్కువ బియ్యం కొని గత 20 రోజులుగా బోట్లు లారీలలో రవాణాచేశారు. జులై 12 నుండి వారు రు. 21 కి నల్లార్లు ధాన్యం కొని బస్తాను రు. 8 చొప్పున లారీ రవాణాకు ఖర్చు చేస్తున్నారు. జులై 13 న వెయ్యి బస్తాల ధాన్యం కొని ఎక్కువ భాగం లారీలలో రవాణా చేశారు. కేరళ వ్యాపారులు రవాణా సౌకర్యాలు లేక చాల యిబ్బంది పడుతున్నారు.

వచ్చే అక్టోబర్, నవంబర్ మాసాల వరకూ బియ్యం ధర ఏ మాత్రం తగ్గదని భావించబడుతున్నది.

ధనికులు ధాన్యాన్ని నిల్వచేసి ఉంచుకున్నారనీ, వారు కంట్రోలు ధరలకు మార్కెట్లకు ధాన్యాన్ని పంపేటట్లు కేంద్ర ప్రభుత్వం చేయలేకపోయిందనీ కమీషన్ ఏజంట్లు, ఫర్వార్డింగ్ ఏజంట్లు, మిల్లర్లు అంటున్నారు.

గుంటూరు, కడప జిల్లాల వ్యాపారులు చౌక రకం బియ్యం కొంటున్నారు.

నిన్నటి ధరలు

తాడేపల్లిగూడెంలో ఈ క్రిందివి ఎగుమతి ధరలు:

ఉప్పుడు బియ్యం: నల్లార్లు బస్తారు. 95 15, గరిక సన్నాలు రు. 31. 37, ఇవి కంట్రోలు ధరకంటె సుమారు రు. 5 ఎక్కువ.

ముడి బియ్యం: గరిక సన్నాలు రు. 37, 25 అక్కుళ్ళు మిశ్రమం రు. 40, కృష్ణ కాటుకలు రు. 41.50 నుండి రు. 41. 75 సన్న కృష్ణ కాటుకలు రు. 42.50 నుండి రు. 43, కిచిడి సాంబలు రు. 43 నుండి రు. 43. 50 బంగారు తీగలు రు. 44.

స్థానిక ధరలు: 186 పౌన్లు ధాన్యం బస్తా నల్లార్లు రు. 21 గరిగిక సన్నాలు, అకు సన్నాలు రు. 22. 25 నుండి 23, అక్కుళ్ళు రు. 24 నుండి రు. 25. 50 కృష్ణ కాటుకలు రు. 26 సన్న కృష్ణ కాటుకలు రు. 26. 25 నుండి రు. 26-50, కిచిడి సాంబలు రు. 28, బంగారు తీగలు రు. 28

నేటి వస్తువిపణి ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కోఆపరేటివ్ ఏజంట్సు

టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, జులై 15

120-శేర్లు. పల్లా ఒక్కంటికి		
పొడ్డుబియ్యం	58-8-0	58-0-0
నెంబర్లు కొ॥	58-8-0	62-0-0
సాంబర్లు కొ॥	66-8-0	70-0-0
చూకలు	80-0-0	88-0-0
వరంగల్ సా॥ కొ॥	69-0-0	72-0-0
కందులు పెద్దవి		60-8-0
కందులు చిన్నవి	58-0-0	55-0-0
మినుములు	52-8-0	54-0-0
పెసగలు	46-4-0	48-0-0
తెల్లం	48-0-0	50-0-0
పెసర్లు కొత్తవి		69-0-0
తెల్లజొన్నలు	39-0-0	41-12-0
పచ్చజొన్నలు		40-8-0
మిరపకాయలు	180-0-0	200-0-0
పసుపు		61-0-0
పుల్లిగడ్డ కొ॥	15-0-0	22-0-0
చింతపండు కొ॥	50-0-0	60-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
కోథన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	77-0-0	80-0-0
చిన్నకందిపప్పు	70-0-0	75-0-0
సెనగపప్పు	61-0-0	63-0-0
పెసరపప్పు	90-0-0	92-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
లంకపిండి		60-8-0
ఆముదాలు		
12 శేర్ల మణుగు		
అల్లం	6-8-0	7-0-0
యెల్లిగడ్డ	6-0-0	9-0-0
పల్లు మానె		16-10-0
ఆలుగడ్డలు		8-0-0

ఈప్రకారము యీరోజు అయిన దరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

అభివృద్ధి బ్లాకుల కార్యకలాపాలు

హైద్రాబాద్, జులై 16

సామాజికాభివృద్ధి విషయాలనుపరిశీలించే శాసన సభ్యుల రాష్ట్ర సలహా సంఘం రెండవ సమావేశం జులై 8, 9 తేదీలలో జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డిగారధ్యక్షత వహించారు. ప్లానింగ్ శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజుగారు, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ పి. తిమ్మారెడ్డి గారు, విద్యా శాఖా మాత్యులు శ్రీ యన్. బి.పి పట్టాభిరామారావుగారు రహదార్ల శాఖామాత్యులు శ్రీ యం. నరసింగరావుగారూ, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు హాజరైనారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్లానింగ్ శాఖ కార్యదర్శి, వివిధ ప్రభుత్వ శాఖాధిపతులు, యితర అధికార్లుకూడా హాజరైనారు

అభివృద్ధి బ్లాకులలో జరుగుచున్న కార్యక్రమాలు సమావేశంలో సమీక్షింపబడినవి. పంచాయతీ సమితుల నిర్మాణ పథకమును గురించి సంఘ సభ్యులు శ్రద్ధగా చర్చించారు. అంతేకాక ప్రతి జిల్లాలోనూ ఒక బ్లాకు గ్రామంలో "ప్రతి కుటుంబాని కొక ప్రణాళిక" అనే పథకమును అమలు పరచే విషయం కూడా శ్రద్ధగా పరిశీలించబడింది. సభ్యులు అనేక సూచనలు చేశారు. ప్రతి కుటుంబాని కొక ప్రణాళిక పథకముయొక్క ఆశయాలను గురించి ముఖ్యమంత్రి వివరించారు. ప్రతి కుటుంబమును ఈ పథకము క్రిందికి గొనివచ్చి, దాని జీవన ప్రమాణము పెంచవలెనంటే ప్రతి కుటుంబానికొక ప్రణాళిక వేసి దానిని 2 నుండి 5 సంవత్సరాలలోగా అమలు పరుచుటయే మార్గమని వారుపేర్కొన్నారు. ఈ పథకం పైలట్ పథకమువంటిదనీ, దీని ఫలితాలనుబట్టి అన్ని బ్లాకులకూ, గ్రామాలకు దీనిని విస్తరింప జేసే విషయం ఆలోచిస్తుందనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్లాకులలో స్త్రీజన సంక్షేమము, బాలబాలికల సంక్షేమముసహా యి ఉద్దేశించబడిన సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు పథకమును గూడా సంఘంవారు ఆమోదించారు. గ్రామ సేవకుల శిక్షణ కార్యక్రమ విషయాలు కూడా చర్చించ బడినవి సభ్యులుఅనేక అమూల్యమైన సలహాలు యిచ్చారు.

దొంగసారా బట్టీల పట్టుబడి

ఏలూరు, జులై 16

తణుకు సర్కిల్స్ ఇన్‌స్పెక్టర్, ఆత్రిలి సర్కిల్స్ ఇన్‌స్పెక్టర్ తగు సిబ్బందితో రేలంగి, మీనవల్లూరు గ్రామాలపై దాడిచేసి 4 దొంగ సారా బట్టీలను, 12 సారా నిల్వ ప్రదేశాలనూ కనిపెట్టి 16 గురిని అరెస్టు చేశారు.

ఏలూరు తాలూకా పోలీసు అధికారులు, పెదవేగి అటవీ ప్రాంతంపై దాడిచేసి 7 దొంగసారా కేసుల్ని పట్టుకొని 8 మందిని అరెస్టు చేశారు.

సైకిల్ దొంగతనం

తాడేపల్లిగూడెంలో సైకిల్ దొంగిలించిన కల్లె వెంకటేశ్వరరావును యిక్కడ అరెస్టుచేశారు. సైకిల్ పోయిన వ్యక్తి తాడేపల్లిగూడెం పోలీసులకు ఫిర్యాదుచేయగా వారు ఏలూరు పోలీసులకు ఫోనుచేసి యితనిని అరెస్టుచేశారు.

జిల్లాలో మొత్తం మద్యనిషేధ కేసులు

జూన్ నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తం 1541 మద్య నిషేధ కేసులు పట్టుబడినవి. ఆ నెలలో మొత్తం 1595 కేసుల్ని పరిశీలించి 108 మందికి కఠిన శిక్ష విధించారు.

మేజిస్ట్రేట్ బదిలీ

ఫస్టు అడిషనల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు కుమారి లంకా సరస్వతి సెకండ్ అడిషనల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేంట్‌గా పదవీ స్వీకారంచేసింది. ప్రస్తుతం సెకండ్ అడిషనల్‌గా పని చేస్తున్న శ్రీ ఎం. పద్మనాభన్ ఫస్టు అడిషనల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా పదవిని స్వీకరించారు.

టర్కీ, అమెరికాల సహాయానికై జోర్డాన్‌రాజు అభ్యర్థన

బ్రిటను సహాయాన్ని మాత్రం కోరలేదట

లండన్, జులై 16

జోర్డాన్‌రాజు హుసేన్ టర్కీ, అమెరికాలను సహాయానికై అర్థించాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అయితే బ్రిటన్‌ను యింకామిలటరీ సహాయానికి అభ్యర్థించలేదని తెలుస్తున్నది.

జోర్డాన్ సహాయాన్ని కోరితే తప్పించి మంత్రివర్గ సమావేశంజరపడం అనవసరమని మంగళవారంరాత్రి జరపవలసిన మంత్రివర్గసమావేశాన్ని రద్దుచేయడం జరిగింది.

మ్యాక్మిలన్ చర్చలు

బ్రిటిష్ ప్రధాని మ్యాక్మిలన్ యింటరక్షణమంత్రి, కార్మికమంత్రి ప్రధానిని కలసి చర్చలు జరిపారు. రక్షణశాఖ కార్యాలయంలో అదేసమయంలో నావిక, వైమానిక, సైనికదళాధిపతులు సమావేశమై చర్చలుజరిపారు.

కార్మిక పక్షనాయకులు కామన్సు సభవద్ద మూడోసారి సమావేశమై మధ్యప్రాచ్య పరిస్థితిపై తమవైఖరిని గురించి చర్చించారు అమెరికాసైన్యం టిరుట్‌లో దిగడం, జోర్డాన్‌లో బ్రిటన్ జోక్యంగురించి ప్రతిపక్షనాయకులు ఒకే విధమైన అభిప్రాయంలో లేరని తెలుస్తున్నది.

.....

బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య వారి ఉచిత విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, జూలై 16

1958లో బ్రిటన్‌లో భారత జాతీయులకు పారిశ్రామిక శిక్షణ గడిపే నిమిత్తం బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య ఆరు సి. తరగతి ఉచితవిద్యార్థి వేతనాలను యిస్తారని మాటయిచ్చింది. ఈ ఉచిత విద్యార్థి వేతనాలు 6 నెలలు మొదలు 12 నెలలపాటు యివ్వబడతాయి.

దరఖాస్తు దార్లు ఇంజినీరింగులో రెండవ శ్రేణి డిగ్రీగాని, తత్తుల్యమైన డిప్లొమాగానీ పొందినవారై ఉండాలి. అభ్యర్థుల వయస్సు 35 ఏళ్ళకు మించకూడదు. పట్టభద్రులైనఅనంతరం 5 ఏళ్ళ అనుభవం కల్గినవారై ఉండాలి.

ఏడాదికి 500 పౌన్లభత్యం యివ్వబడుతుంది. ఇందులో ఏడాదికి 100 పౌన్లు అభ్యర్థులే భరించ వలసి ఉంటుంది. బ్రిటన్ రానుపోను అయ్యే ఖర్చు ఇండియా ప్రభుత్వం భరిస్తుంది.

యజమానులచేత ప్రతిపాదించబడే అభ్యర్థులే ఈ విద్యార్థి వేతనాలకు అర్హులుగా పరిగణించబడతారు. దరఖాస్తు ఫారాలకు యితర వివరాలకు వైజ్ఞానిక పరిశోధనా సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, (సెక్షన్ సి ఎస్. 2), "ఎమ్" బ్లాక్, న్యూఢిల్లీకి వ్రాయాలి.

దరఖాస్తులు ఆగస్టు 31 వ తేదీలోగా పంపుకోవాలి.

ఆఫ్రికాపై అణుప్రసార ప్రమాదం

కెయిరో, జులై 16

ఫ్రాంసు సహారాలో అణ్వాయుధ పాటవ పరీక్షలు జరపదలచుకున్నదనే వార్తలపై వ్యాఖ్యానిస్తూ "అల్ అహ్రామ్" పత్రిక యీ పాటవ పరీక్షలు 20 కోట్ల ఆఫ్రికన్లకు ప్రత్యక్ష ప్రమాదమని హెచ్చరించింది. ఆఫ్రికన్ రాజ్యాలన్నీ ఏకమై, అణ్వాయుధ పాటవ పరీక్షలు ఆపివేయబడాలనీ, నిషేధించబడాలనీ కోరే యితర దేశాలతో చేతులు కలపాలి అని కోరింది.

తుపాకి దెబ్బవల్ల గాయాలు

నిజామాబాదు, జులై 15

ఏనాంపల్లి గ్రామానికి చెందిన నరసింహులు వయస్సు 40 సంవత్సరాలు తుపాకి దెబ్బతో ఈనెల 12 వ తేదీన ఆస్పత్రిలో చేర్పబడినాడు. ఈతనికి ఆ గ్రామపు ఇంకొకనితో శత్రుత్వం కలదని అతను 12 బోర్ రైఫిల్ తీసుకొని వచ్చి పొంచి ఉండి ఈతనిపై కాల్పాడట. తుపాకి చప్పుడు వినరాగానే ఇరుగుపొరుగువారు ఇక్కడికి రావడంతో అతను పారిపోయినాడు.

.....

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

నిర్గంబర్ బజార్, ఫోన్. నెం. 498

హైద్రాబాదు, జులై 15

బంగారం	105-21-0
అశోక చీపురు	106-0-0
సవరను	70-0-0
వెండి తు. 100 కి.	178-0-0
చిల్లర తు. 1 కి.	1-13-0

పాముకాటుకు ఉచిత చికిత్స

మూసాపేట, జులై 16

మహబూబ్‌నగరం జిల్లా మూసాపేటనుండి తాకూరు లక్ష్మణ్ సింగ్ యిలా వ్రాస్తున్నారు:

"మాదగ్గర పాము, కుక్క, పిచ్చికుక్క, ఎలుక మరియు చుంబెలుక కాటుకు ఉచితముగా చికిత్స జరుగును. ఒకవేళ ఎవరికైన పాము కరచిన తక్షణమే అతడు ఈక్రిందివిధముగా ఒట్టుపెట్టవలయును. "శాకూరులక్ష్మణ సింగ్ ఒట్టుకలదు విషముదిగవలెను" ఈవిధముగా మూడుసార్లు నుడువవలెను. ఎక్కువసార్లు అనిన నష్టమేమియులేదు. పాముకరచిన తక్షణమే స్మృతితప్పియున్న యెడల ఇతరులు ఎవరైన పైవిధముగా స్మృతి కలుగువరకు చెవులలో అనవలయును స్మృతి రాగానే అతని నోటిగుండా యథావిధిగా ఒట్టుపెట్టించవలయును. మరియు వెంటనే కాలనిర్ణయముగావించవలెను. అనగా ఒక మాసము, రెండు మాసముల నిర్ణయించిన కాలపరిమాణములోనేకరిచినవారిపేరు వయస్సు కులము, విలాసము ప్రత్యుత్తరకార్డు సమేతముగా తెలియపరచవలెను. అట్లుచేయని యెడల నష్టములుగును.

కుక్క, ఎలుక, చుంబెలుక కరచిన యెడల ఒట్టుపెట్టరాదు. కాని ఈక్రింది విలాసముపై స్వయముగా వేంచేసి మూడురోజులు మంత్రించిన నీరు త్రాగవలయును.

పశువులకు పాము కరచినయెడల ఒక చెంబులో నీళ్ళుతీసుకొనిఅందులో 5 వేపకొనలు అద్దుకుంటు పైబట్టతో ముక్కునుంచి తోకవరకు 21 మారు తుడువవలసినది. ఆనీళ్ళుఆకుకడుపులో తాపవలసినది, విషముదిగును.

.....

ఇబ్రాహీం పట్నం ప్రభుత్వోపాధ్యాయ సంఘం

ఇబ్రాహీంపట్నం, జులై 16

12-7-58వ తేదీన ఇబ్రాహీంపట్టణ తాలూకా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ కౌన్సిలు సమావేశము స్థానిక సామాజిక మందిరమున శ్రీ వి. పి. రాఘవాచారి (కేంద్ర అధ్యక్షులు) అధ్యక్షతన జరిగెను. శ్రీ కాళోజి నారాయణరావు, శ్రీమనోహరరావు ఎమ్. ఎల్. సి. ఎస్. గార్లు కూడ ప్రత్యేక ఆహ్వానముపై హాజరైరి. 100కి పైగా ఉపాధ్యాయులు తాలూకా నలుమూలలనుండి విచ్చేసిరి. ఈ దిగువ కార్యవర్గము ఎన్నుకోబడెను.

వి. గురుచరణము అధ్యక్షుడు, వి. సుబ్రహ్మణ్యము సెక్రటరీ, యం. పద్మనాభాచారి: సంయుక్త కార్యదర్శి, యాదగిరిరావు: ఆర్గనైజింగు సెక్రటరీ షమాబుద్దీను: కోశాధికారి.

జిల్లా కేంద్ర కౌన్సిల్‌కు ప్రతినిధులు: సీతారామయ్య, ఆల్బ్రెడ్, నిట్టల సుబ్రహ్మణ్యం, వి. గురుచరణము.

వైశాఖకు శ్రీ వి. పి. రాఘవాచారిగారిచే ప్రారంభోత్సవం గావింపబడెను. ముఖ్యమగు కొన్ని తీర్మానములుకూడా ఆమోదింపబడెను.

పై సందర్భమును పురస్కరించుకొని మనోహరరావు, కాళోజినారాయణరావు, వి. పి. రాఘవాచారి (కేంద్ర అధ్యక్షులు) గార్లకు డా॥ లక్ష్మీనరసయ్య ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతన ప్రక్కందన తాంబూలములతో సన్మాన పత్రములు సమర్పింపబడెను. అతిథులు ముప్వురును పరిచయము చేయుచు శ్రీ నిట్టల సుబ్రహ్మణ్యం (సెక్రటరీ) వారి గుణగణములను, సేవానిరతిని, కార్య దీక్షను ఉగ్గడించిరి. అతిథులు ముప్వురు యథోచిత సమాధానము లొసంగిరి. పై సందర్భమున తేనీటి విందు జరుపబడెను.

మరియు శ్రీ కాళోజిగారి అధ్యక్షతన కవిసమ్మేళనముకూడ జరుపబడెను.

లెబనానుకు

(1 వ పేజీ తరువాయి)

మాటను అక్కడి ఆంతరిక పరిస్థితి దృష్ట్యా లెబనాన్ పరిశీలకుల జట్టు ప్రస్తావించలేదని లాయిడ్ కామన్స్ సభలో నేడన్నాడు. భద్రతాసంఘంలో బ్రిటన్ అమెరికా తీర్మానానికి అనుగుణంగా ఓటుచేస్తుందని కూడా ఆతడన్నాడు. వీరుట్‌కు అమెరికాసేనలు చేరినందున ఏమీ ప్రాముఖ్యం కనిపించలేదనీ ప్రజలు పైగా స్వాగతించారనీ లాయిడ్ ప్రకటించాడు

తైనోవాలోఉన్న బ్రిటిష్ క్రూయిజర్ నేడు ఎక్కడికో బయలుదేరి వెళ్ళింది అది అసలు వచ్చేవారం దాకా కదలవలసిందికాదట.

ఖైదీగా ఫైజల్ రాజు

పదవీచ్యుతుడైన ఇరాక్ రాజు ఫైజల్ నూతన ప్రధాని అబ్దెల్ ఖాసిం ప్రభుత్వానికి బందీగా ఉన్నాడనీత్వరలో ఆతనిపై సైనిక న్యాయస్థానములో విచారణ జరుగుతుందనీ ఒక టర్కీ వార్తాపత్రిక వ్రాసిందని అంకారానుండి వార్త చేరింది.

జోర్డాన్‌కుఅమెరికానూనెసప్లయి

ఇరాక్ విప్లవంవల్ల జోర్డాన్‌కు నూనెసప్లయిలో ఇబ్బందులు ఏర్పడినందున అమెరికా నూనెసప్లయిచేసి ఆదుకోడానికి నిశ్చయించినట్లు వాషింగ్టన్‌వర్గాలద్వారా తెలిసింది.

పబ్లికు నోటీసు

శ్రీ అక్కపెద్ది గోపాలశాస్త్రి, శ్రీ చుండూరు వెంకటరెడ్డి చారిటీసు లిమిటెడ్ కు సంబంధించిన ట్రస్టీగా ఉన్నారు. సదరు చారిటీసు యొక్క ట్రస్టీగా ఉన్నట్టి శ్రీ గోపాలశాస్త్రి తమ పవరు ఆఫ్ అట్టార్నీ రద్దుచేయడం జరిగినదనీ, సదరు గోపాలశాస్త్రి శ్రీ చుండూరు వెంకటరెడ్డి గారికి పవర్ ఆఫ్ అట్టార్నీ యేజంటుకారనినీ, సదరు గోపాలశాస్త్రి తో యే విధమైన వ్యవహారములు చేయకూడదనినీ ఇందు మూలముగా తెలియచేయడమైనది.

పాటిబండ సుందరరావు, అడ్వొకేటుఫర్ శ్రీ చుండూరు వెంకటరెడ్డి చారిటీస్ & శ్రీ చుండూరు వెంకటరెడ్డి విజయవాడ.

పబ్లికు నోటీసు

శ్రీ అక్కపెద్ది గోపాలశాస్త్రి, శ్రీ చుండూరు వెంకటరెడ్డి చారిటీసు లిమిటెడ్ కు సంబంధించిన ట్రస్టీగా ఉన్నారు. సదరు చారిటీసు యొక్క ట్రస్టీగా ఉన్నట్టి శ్రీ గోపాలశాస్త్రి తమ పవరు ఆఫ్ అట్టార్నీ రద్దుచేయడం జరిగినదనీ, సదరు గోపాలశాస్త్రి శ్రీ చుండూరు వెంకటరెడ్డి గారికి పవర్ ఆఫ్ అట్టార్నీ యేజంటుకారనినీ, సదరు గోపాలశాస్త్రి తో యే విధమైన వ్యవహారములు చేయకూడదనినీ ఇందు మూలముగా తెలియచేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

టిట్ టెండరు నోటీసు

దిగువ పేర్కొన్న పనులకై రిజిస్టరైన పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్ల వద్దనుండి సీల్డు టెండర్లుకోరబడుచున్నవి.

వ. నెం.	పనిపేరు.	కంట్రాక్టు మొత్తం	అగ్రిమెంటు పద్ధతి.	చలానారూపమున టెండరుతో పాటు చెల్లించవలసినబయానా ధనము.
		రు.		రు.
1.	హైదరాబాదుజిల్లా మెదచల్ లో బేసిక్ ట్రైనింగ్ పాఠశాల, హాస్టలు భవనముల నిర్మాణము.	1,58,000	పూర్తికంట్రాక్టు.	3,955

1. టెండర్లు 13-8-58 తేదీ బుధవారము సా. 3-30 గంటలవరకు స్వీకరించబడును.
2. 13-8-58 తేదీ బుధవారము సా. 4 గంటలకు టెండర్లు దిగువ సంతకంచేసిన అధికారిచే తెరువబడును
3 రేట్ల షెడ్యూలు, స్పెసిఫికేషన్ వగైరాతోసహా టెండరు పత్రము ఆఫీసు పనిచేయు రోజులలో, పనిచేయు వేళలలో 30-7-58 నుండి 6-8-58 వరకు - యీరెండురోజులుకూడా - రు. 13-25 న. పై. ల, అతరాల పదమూడు రూపాయిల ఇరవైఅయిదు నయాపైసల వెలకు విక్రయించబడును. ఏ పరిస్థితుల్లోనూ యీసొమ్ము మురదా ఇవ్వబడదు.
4. అగ్రిమెంటుబాండు సంతకముచేసిన తేదీయే మార్కవుట్ తేదీగా పరిగణించి, ఆనాటినుండి 12 నెలలలోగా పనిమొత్తము పూర్తిచేయవలెను.
5. ఆదాయపుపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు చూపగల కంట్రాక్టర్లుమాత్రమే యీపనికిటెండరు పంపనర్హులు.
6. ఈపని ఎం. డి. ఎస్. ఎస్. ననుసరించి జరుగవలెను.

కె. రామస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్,
హైదరాబాదు.

రేపే 2-45 గం॥ నుండి మహత్తరమైన విడుదల

కుటుంబములకు ఉత్తమ ఆకర్షణీయ చిత్రము.

ఎమ్. ఎ. వి. పిక్చర్స్

ముందడుగు

[తెలుగు]

తా॥ జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ, హేమలత, వై. వి. రావు.